నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
చర్చ తెలంగాణ దిన పత్రిక
ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అక్షర రూపం దాల్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో బ్యూరో, జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 23 సంచిక : 05
శనివారం, సెప్టెంబర్ 27, 2025 , పేజీలు - 12 వెల: 2/-

## తెలంగాణ డిజిపిగా శివధర్ రెడ్డి



హైదరాబాద్,సెప్టెంబర్26: తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు శివధర్ రెడ్డి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ఇంటలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తు న్నారు. శివధర్ రెడ్డిని నియమిస్తూ ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.



బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జిఓ జారీ
కమిటీ సిఫారసులను ఆమోదించిన ప్రభుత్వం
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు
ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం భేటీ

## రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

హైదరాబాద్,సెప్టెంబర్26: తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243%ఱ, 243%తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం మిగతా2లో...



## బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

ఇడి సోదాను స్వాగతించిన బండి సంజయ్

హైదరాబాద్,సెప్టెంబర్26: నగరంలో లగ్జరీ కార్ల విక్రయాల డీలర్ బసరత్ ఖాన్ ఇళ్లు, కార్యాలయంతో పాటు- అతని స్నేహితుల ఇళ్లలో ఈడీ సోదాలు ముగిశాయి. దాదాపు 6 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కేసులో బసరత్ ఖాన్‌ను ఇప్పటికే అహ్మదాబాద్ ఈడీ అధికారులు మిగతా2లో...

## బీహార్‌లో ఎన్నికల తాయిలం

● ఒక్కో మహిళ ఖాతాలో పదవేలు ● మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం



న్యూఢిల్లీ/పాట్నా, సెప్టెంబర్ 26: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బీహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం మిగతా2లో...




## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్
భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 26: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు మిగతా2లో...

## కోల్ ఇండియా కార్మికులకు లక్ష

● కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ ● ప్రీమియం లేకుండా బీమా కవరేజ్ ● ఎక్స్-గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు ● కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం



న్యూఢిల్లీ,సెప్టెంబర్26: దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దార్శనిక మార్గదర్శకత్వంలో కీలక మైలురాళ్లను సాధించామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ప్రతి కార్మికుడి సహకారాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ ఆమోదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి కార్మికుడు వారి అంకితభావం, అవిశ్రాంత కృషికి బహుమతిగా రూ. 1,03,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఉద్యోగులకు బీమా కవర్ రూ. 1 కోటి వరకు గణనీయంగా పెంపు. ఇది కుటుంబాలకు బలమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు.మొదటిసారిగా, శాశ్వత ఉద్యోగులు కాని వారికి బీమా కవర్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సమగ్ర సంక్షేమం వైపు ఒక సమగ్ర అడుగును సూచిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.కోల్ ఇండియా లిమిటెడ్ , మిగతా2లో...



2లో

## చాకలి ఐలమ్మ, మన్మోహన్‌లకు సిఎం నివాళి

## రాహుల్ అమెరికా వ్యాఖ్యల దుమారం

● రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు



2లో

## జూబ్లీహిల్స్‌పై కెసిఆర్ సమాలోచనలు



సీనియర్ నేతలతో తాజా పరిస్థితులపై సమీక్ష

గజ్వేల్,సెప్టెంబర్26: త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబిత ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు- పలువురు నాయకులతో మిగతా2లో...

## రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

● అప్రమత్తం అయిన ప్రభుత్వం ● అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్



హైదరాబాద్,సెప్టెంబర్26: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు- సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి గారు శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ మిగతా2లో...

## బీహార్‌లో ఎన్నికల తాయిలం

(మొదటి పేజీ తరువాయి)

పశుపోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.

## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

(మొదటి పేజీ తరువాయి)

వర్తించవని పేర్కొన్నారు.అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు- చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తా మన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

## రాహుల్ అమెరికా వ్యాఖ్యల దుమారం

● రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**అలహాబాద్, సెప్టెంబర్ 26:**సిక్కుల గురించి వివాదాస్పద వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. ఈ కేసులో రివిజన్ పిటిషన్ స్వీకరించిన వారణాసి స్పెషల్ కోర్టు ఉత్వర్తులను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసులో విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రాహుల్ 2024లో అమెరికా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వివాదాస్పదం అయ్యాయి. భారతదేశంలోని సిక్కులు తలపాగాలు లేదా కారా ధరించడానికి అనుమతి లేదని, గురు ద్వారాలలోకి ప్రవేశించడానికి కూడా అనుమతి లేదని ఆయన చేసిన వ్యాఖ్యలపై పిటిషన్ దాఖ లైంది. సిక్కులకే కాకుండా ఇండియాలో అన్ని మతాల ప్రజలకు స్వేచ్ఛగా తమ మతాన్ని అనుస రించే అవకాశం లేదని ఆయన వర్జీనియాలో ఓ మీటింగ్ సందర్భంగా అన్నారు. రాహుల్ వ్యాఖ్యల పై 2024 నవంబర్ 28న దాఖలైన పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు (ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు) విచారణ తర్వాత కొట్టివేసింది. దీంతో నాగేశ్వర్ మిశ్రా అనే వ్యక్తి వారణాసి సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రివిజన్ పిటిషన్ ను స్వీకరించేందుకు 2025 జూలై 21 స్పెషల్ కోర్టు అంగీ కరించింది. స్పెషల్ కోర్టు ఉత్తర్వులను రాహుల్ అలహాబాద్ హైకోర్టులో సవాలు చేశారు. ఇరు వైపుల వాదనలు విన్న తర్వాత సెప్టెంబర్ 3న తీర్పును రిజర్వ్ చేసింది కోర్టు. లే-టె-స్టుగా రాహుల్ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు రిజెక్ట్ చేయడంతో ఆయనపై విచారణ వేగవంతం కానుంది.

## బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

అరెస్టు చేశారు. రాజకీయ నాయకులు, వ్యాపారులకు ఆయన లగ్జరీ కార్లు అమ్మినట్టు- ఈడీ గుర్తించింది. విదేశాల నుంచి తెచ్చిన కార్లకు పన్ను ఎగవేత ఆరోపణలతో ఈడీ సోదాలు చేపట్టింది. బసరత్ ఖాన్ ఎవరికి కార్లు విక్రయించారనే దానిపై కూడా ఈడీ అధికారులు ఆరా తీశారు. రూ.కోట్ల మేర కస్టమ్స్ మోసం కేసులో గతంలోనూ బసరత్ ఖాన్ అరెస్టయ్యారు. అక్రమ కార్ల దిగుమతులపై ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నట్లు- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. దేశ ఖజానాకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రేతలతోపాటు- కొనుగోలుదారుల పైనా విచారణ జరపాలన్నారు.

## చాకలి ఐలమ్మ, మన్మోమన్‌లకు సిఎం నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్26:** తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఆమె పోరాటం తెలంగాణ ఉద్యమానికి స్ఫూరతి అని కొనియాడారు. ఆమె జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే దివంగత ప్రధాని మన్మోహన్‌కు సిఎం నివాళి అర్పించారు. ఆయన జయంతి సందర్భంగా మన్మోహన్‌ను తలచుకున్నారు. ఆర్థికవేత్తగా, సంస్కర్తగా మన్మోహన్ సేవలు చిరస్మరణీయమని అన్నారు.

## జూబ్లీహిల్స్‌పై కెసిఆర్ సమాలోచనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు- అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు- తెలుస్తోంది.

## కిషన్ రెడ్డి చేసిందేమిటో చర్చకు సిద్ధం: మహేశ్ కుమార్ గౌడ్

**/న్యూఢిల్లీ,సెప్టెంబర్26:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా-ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్‌తో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి బిల్లు ఎందుకు పెండింగ్ లో ఉందో చెప్పాలని డిమాండ్

## రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న BC కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, %ాజ, ాా, దీజ%లకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ %దీజ% కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% BC కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000ం) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

## కోల్ ఇండియా కార్మికులకు లక్ష

(మొదటి పేజీ తరువాయి)

దాని అనుబంధ సంస్థలలో, కార్మికుడి వరకు, సమానత్వం, ఐక్యత, కోల్ పరివార్ ఒక గుర్తింపును సూచిస్తూ యూనిఫాం డ్రెస్ కోడ్ పరిచయం. ఎక్స్-గ్రేషియా పరిహారాన్ని రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచారు. ఇది కష్ట సమయాల్లో కుటుంబాలను ఆదుకోవాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పండుగ సీజన్ ప్రారంభంలో వస్తున్న ఈ ప్రకటన, ప్రతి కార్మికుడి గౌరవం, సంక్షేమంతో అభివృద్ధి ముడిపడి ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇది కేవలం ఆర్థిక బహుమతి మాత్రమే కాదు, దేశానికి ఇంధనంగా నిలిచే బొగ్గు పరివార్‌కు గుర్తింపు, కృతజ్ఞత, సాధికారత సందేశమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వం, విధానాలలో ప్రజలను హృదయంలో ఉంచడానికి మార్గనిర్దేశం చేసింది. పనితీరులో దృఢంగా ఉండటమే కాకుండా కరుణ స్ఫూర్తితో కూడిన రంగాన్ని నిర్మించడానికి మోదీ దిశానిర్దేశం స్ఫూర్తినిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశ బలం దాని కార్మికుల ఐక్యత, దాని దృక్పథంలోని స్పష్టతలో ఉందని బొగ్గు పరివార్ కలిసి నిరూపించింది. మన సోదరభావంలోని ప్రతి సభ్యునికి కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, బలమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారుప్రధాని మోదీ చెప్పినట్లుగా, "సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం ద్వారా మార్గనిర్దేశం చేసిన భారతదేశం ఇప్పుడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి పట్టు నుండి విముక్తి పొందేలా సహాయపడే స్థితిలో ఉంది." ఈ మాటలు బొగ్గు రంగం పురోగతి, సంక్షేమం రెండింటికీ మూల స్తంభంగా ఉండేలా చూసుకుంటూ, నూతన దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు స్ఫూర్తినిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో -టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టు-కొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మీ ఆలయం సమీపంలోని లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు- వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో-లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీ-మ్‌లను, అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు.

## పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి

● నేడు శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్

● హాజరుకానున్న సిఎం రేవంత్

**/హైదరాబాద్,సెప్టెంబర్26:**పర్యాటక రంగం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సా రించింది. ఇందులో భాగంగా శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్ శనివారం జరుగనుంది. ఈ కార్య క్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. టూరిజం కాంక్లేవ్ ద్వారా పర్యాటక రంగానికి రూ.15 వేల కోట్ల పెట్టుబడులు, 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. హుస్సేన్ సాగర్‌లో డబుల్ డెక్కర్ బోట్‌ను 'ముచుకుందా' పేరుతో నేడు ప్రారంభించనుంది. అలాగే, తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, రిసార్టులు, ఫైవ్‌స్టార్ హోటళ్లు ఏర్పాటు- చేయనుంది. అలాగే, ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించనుంది. సినిమా షూటింగ్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సింగిల్ విండో అనుమతులు ఇవ్వనుంది. మెడికల్ వాల్యూ టూరిజం పోర్టల్ ప్రారంభించనుంది. ప్రపంచం నలుమూలాల నుంచి పేషెంట్లకు సౌకర్యం కల్పించనుంది. తెలంగాణలో హెలికాప్టర్ టూరిజం ప్రారంభించనుంది. సోమశిల - శ్రీశైలం రూట్‌లో తొలి సర్వీసులు కల్పించనుంది. వీటితో పాటు- సీప్లేన్ టూరిజం కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. టూరిజం పోలీస్ ఫోర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. టూరిజం పోలీస్ ఫోర్స్‌లో 15 మంది నుంచి 90 మందికి పెంచనుంది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ, ట్రావెల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. అలాగే, డిజిటల్ టూరిజం కార్డును కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది.

## రేవంత్ వైఖరి వల్లనే ఎల్ అండ్ టి నిష్క్రమణ

● మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్26:** సిఎం వైఖరి వల్నే ఎల్ అండ్ టి మెట్రోను వదులుకుందని కెటిఆర్ అన్నారు. అనేక కష్టాలు ఎదుర్కొని ఎల్ అండ్ టీ .. మెట్రోను నడిపింది. దాని నిష్క్రమణ రాష్ట్ర ప్రభుత్వానికి మాయని మచ్చ. పెట్టుబడిదారులను సాక్షాత్తూ ముఖ్యమంత్రే బెదిరిస్తున్నారు. నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ మెట్రోకు మంచి డిమాండ్ ఉండేదని, తాము దిగిపోయే నాటికి దేశంలోనే రెండో అతిపెద్ద వ్యవస్థగా ఉందని కేటీఆర్ అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడే ఎయిర్‌పోర్టు మెట్రోకు కూడా శంకుస్థాపన చేసినట్లు- చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైఎస్ఆర్ ఓఆర్ఆర్ నిర్మించినప్పుడు ఒక మంచి పని చేశారని, రోడ్డు పక్కన కొంత భూమిని అదనంగా వదిలారని చెప్పారు. 400 కి.మీ మేర మెట్రో విస్తరణకు కేసీఆర్ ప్రణాళికలు రచించారు. దశలవారీగా మెట్రో విస్తరణకు గతంలో కేబినెట్ ఆమోదం తెలిపింది. అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేశారు. ఆయన తలచుకుంటే ఇప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో పూర్తయ్యేది. భూసేకరణ ఇబ్బంది కూడా లేదు.



## కెసిఆర్‌కు రుణపడి ఉంటా: మాగంటి సునీత

**హైదరాబాద్,సెప్టెంబర్26:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీతను గులాబీ బాస్ కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాగంటి సునీత మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎవరైనా టికెట్ ఆశించవచ్చని... కానీ తనమీద నమ్మకంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ చేసిన అభివృద్ధే తనను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల్లో పోటీ- చేయాల్సి వస్తోందని ఎప్పుడూ అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు మాగంటి సునీత. తన భర్త మాగంటి గోపీనాథ్ పోటీ- చేసినప్పుడు బ్యాగ్రౌండ్ వర్క్ చేశానే తప్ప... బయటకు రాలేదని చెప్పుకొచ్చారు. తన భర్త గోపీనాథ్ మరణాన్ని ఇప్పటికీ జూబ్లీహిల్స్ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలకు గోపీనాథ్ పెద్ద కొడుకుగా ఎప్పుడూ అందుబాటు-లో ఉండేవారని స్పష్టం చేశారు. పార్టీలో అందర్నీ కలుపుతూ ముందుకు వెళ్తానని వెల్లడించారు.

# పోలీస్ వాహనాల కండీషన్‌ను నిత్యం తనిఖీ చేయాలి

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ పోలీస్ శాఖలో వినియోగిస్తున్న అన్ని వాహనాలను ఆయా డ్రైవర్లు ప్రతినిత్యం తనిఖీలు చేస్తూ ఎలాంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ శాఖలో వినియోగిస్తున్న వాహనాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల డ్రైవర్లకు పలు సూచనలను చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే క్రమంలో వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు మంచిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయాల్లో పాటించే నియమ నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని ఆదేశించారు. అకస్మాత్తుగా వాహనం ఆగిపోయినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి అట్టి ఆటంకాలను నివృత్తి చేసుకోగలిగేలా కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. క్రమశిక్షణతో, నిబద్ధతతో పని చేసే వారికి పోలీస్ శాఖలో మంచి పేరు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మోటారు వాహనాల అధికారి సుధాకర్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హెూమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దర్మ యుద్ధం' వాల్ పోస్టర్ ఆవిష్కరణ



చర్చ, అశ్వారావుపేట ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించనున్న ఛలో భద్రాచలం 'ధర్మ యుద్ధం' వాల్ పోస్టర్‌ను అశ్వారావుపేట ఆదివాసి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆదివాసిలందరూ ఈ సభకు ఐక్యతతో కదిలి రావాలని, ప్రతి ఆదివాసి బిడ్డ ధర్మ యుద్ధ పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్టి జాబితా నుంచి చట్టబద్ధత లేని లంబాడీలను తొలగించేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు ఆదివాసి తరాలను కాపాడటానికి ఆదివాసీ ధర్మ యుద్ధం ఉద్యమం ఉధృతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

# ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలో

**- 41 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత**

**- 30 కేజీల పట్టిక, 10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం**



చర్చ, అశ్వారావుపేట:ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 41 క్వింటాళ్ల నల్లబెల్లం, 30 కేజీల పట్టిక, 10 లీటర్ల నాటుసారాయి పట్టుబడింది. వివరాలిలా ఉన్నాయి. తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎ.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ , ఎఇఎస్ కె.తిరుపతిల ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ సి.హెచ్.శ్రీహరి రావు, సిబ్బంది కలిసి శుక్రవారం అశ్వారావుపేట ఆర్‌టీఏ చెక్ పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టాటా ఇంట్రా పికప్ (ఏపి 39 యువై 8379) వాహనంలో 4104 కేజీల నల్లబెల్లం, 30 కేజీల పటిక, 10 లీటర్ల నాటు సారాయి లభ్యమైంది. ఇట్టి నల్లబెల్లంను తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కొడమంచిలి క్రాంతి, సవరపు రవి, పులిదిండి హరీశ్‌లు ఆంధ్రప్రదేశ్ లోని తణుకు నుండి అశ్వారావుపేట మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు తరలిస్తున్నట్లు గుర్తించారు. నిందితుల్లో పులిదిండి హరీష్ పరారీలో ఉండగా, మిగిలిన ఇద్దరి నుండి 2 సెల్‌ఫోన్‌లు సీజ్ చేసి, నల్లబెల్లం, పటిక, నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. అనంతరం నిందితులను, పట్టుబడిన వాటిని అశ్వారావుపేట ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు చెప్పారు. ఏదైనా మత్తు పదార్థాల రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నెం. 18004252523కు సమాచారం ఇవ్వాలని ఎస్సై సి.హెచ్. శ్రీహరి రావు తెలిపారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

# రూ.40 వేలు లంచం తీసుకుంటూ

**- ఏసీబీకి పట్టుబడిన మణుగూరు ఎస్సై రంజిత్**




చర్చ, మణుగూరుఓ నిందితుడికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు మణుగూరు ఎస్సై రంజిత్ రూ.40 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. వివరాలిలా ఉన్నాయి. మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం కేసు విషయమై నిందితుడికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు మణుగూరు ఎస్సై రంజిత్ రూ.40 వేలు లంచంగా డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎస్సై పదే పదే నిందితుడికి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తుండటంతో సదరు నిందితుడు ఆడియో రికార్డులతో ఏసీబీ అధికారులను సంప్రదించాడు. దీంతో పథకం ప్రకారం ఏసీబీ కరీంనగర్ డీఎస్పీ మరియు ఖమ్మం ఇన్‌చార్జి డీఎస్పీ విజయ్ కుమార్ ఎస్సై రంజిత్ రూ.40 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గతంలోనూ ఇదే పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం విధితమే. దీంతో రాష్ట్రంలో మణుగూరు పోలీస్ స్టేషన్ సంఘటన చర్చనీయాంశంగా మారింది.

# బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచాలి: డీఎం సునీత





చర్చ, అశ్వారావుపేట:అశ్వారావుపేట బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత సిబ్బందికి సూచించారు. ఇటీవల నూతనంగా సత్తుపల్లి డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఊటుకూరి సునీత శుక్రవారం అశ్వారావుపేట బస్టాండ్‌ను సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. బస్టాండ్ ప్రాంగణమంతా కలియ తిరిగారు. కార్గో ఏజెంట్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆటోలు ఇన్ గేట్ వద్ద బస్సులు లోపలికి రాకుండా అడ్డుగా ఉంచడం మంచిది కాదని, ఆటో డ్రైవర్లను పిలిచి వారికి సూచనలు చేశారు. స్టాల్స్ ఎదురుగా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని యజమానులకు సూచించారు. బస్టాండ్ పరిశుభ్రంగా ఉండాలని, నిరంతరం పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. డిపో మేనేజర్ వెంట అసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్ ఆర్.వి. రావు తదితరులు ఉన్నారు.

# చాకలి ఐలమ్మకు నివాళి



చర్చ, ఖమ్మం: సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు. ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం పాత కలెక్టరేట్ సమీపంలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు మాట్లాడుతూ ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి యువతరం కొనసాగించాలన్నారు. ప్రజా ఉద్యమాలు లేకుండా హక్కులు సాధించబడలేదని గుర్తుచేశారు. ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటాలు, త్యాగాలతోనే నిజాం పాలన అంతమైందని, నేటి రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు పోరాటాలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, నాయకులు గాదె లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- ఖమ్మం నగర కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య**









చర్చ, ఖమ్మం:రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని, అనేక పర్యాయాలు విన్నవించి, ఆందోళన చేసినా పట్టించుకోకుండా తీవ్ర ఆర్థిక సమస్యలకు గురి చేస్తున్నారని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య ఆవేదన చెందారు. టీఎస్ జీఆర్ఇఏ ఖమ్మం నగర కమాన్ బజార్ యూనిట్ కౌన్సిల్ సమావేశము రమేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్యతోపాటు ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బయ్య మాట్లాడుతూ గత 16 నెలలుగా రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలు కూడా చెల్లించకుండా వారిని వేదనకు గురి చేస్తున్న ప్రభుత్వ విధానాలను తీవ్రంగా నిరసించారు. స్థానిక ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పట్టించుకోకపోతే పెన్షనర్లందరూ ఆందోళనకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. తక్షణమే రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాయల వెంకటనారాయణ, కార్యదర్శిగా చావగాని బాబు హార్దిక, కార్యదర్శిగా పని రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎస్.సత్యనారాయణ , కొండమీది మురళి , లిల్లీ పుష్పం , సహాయ కార్యదర్శిగా హాజీ పాషా, తాతా రాఘవయ్య, ప్రచార కార్యదర్శిగా డి బాలకృష్ణ, జిల్లా కౌన్సిలర్‌గా బాబు శంకర్ , డి.సత్యానందం, బి.వీరభద్రంలు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు, జనార్ధన్ హాజీ పాషా, సాంబశివరావు, ఉపేందర్ రావు, రమేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిసి భవన్‌ను తక్షణం పూర్తి చేయండి

**- బిసి హక్కుల సాధన సమితి**



చర్చ, ఖమ్మం: ఖమ్మం నగరంలో బిసి భవన్ నిర్మాణం అసంపూర్తి దశలో ఉందని, తక్షణం దానిని పూర్తి చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం బిసి హక్కుల సాధన సమితి ప్రతినిధి బృందం ఎన్టీఆర్ సర్కిల్‌లో నిలిచిపోయిన బిసి భవన్‌ను సందర్శించింది. ఈ సందర్భంగా ధనుంజయనాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం బిసి భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి రెండుకోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇప్పుడు నిధులు లేక భవన నిర్మాణం ఆగిపోయిందని, ప్రస్తుత ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రతినిధి బృందంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాటా వెంకటేశ్వరరావు, నాయకులు గాదె లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, కనకయ్య, పెనుగుర్తి వెంకటరమణాచారి, వీరయ్య, యాకయ్య, మహేంద్ర, వెంకన్న తదితరులున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం.







చర్చ: సత్తుపల్లి

సత్తుపల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యగారి పేట సెక్టార్ నందు శుక్రవారం పోషణ మాసం ప్రోగ్రాం అయ్యగారు పేట 11 సెంటర్ నందు సెక్టర్ సూపర్వైజర్ యు మహాలక్ష్మి,ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ముందుగా అంగన్వాడి టీచర్ల తో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణీ స్త్రీలు తల్లులు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు అంగన్వాడి టీచర్లకు వివరించారు, క్రమం తప్పకుండా గర్భిణీలు బాలింతలకు పిల్లలకు టీకాలు వేయించాలని అంగన్వాడి కేంద్రం నుంచి పోషిక ఆహారం క్రమం తప్పకుండా అందించాలని అంగన్వాడి టీచర్లకు ప్రాజెక్టు సిడిపిఓ, మెహరున్నీషా బేగం సెక్టర్ సూపర్వైజర్ మహాలక్ష్మి ఆదేశించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు వున్నా ఆహారాలు గురుంచి వివరించారు.అలాగే సెక్టార్ మీటింగు లో ఆన్లైన్ రిపోర్ట్స్ మీద రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ కే అరుణ, మంగ, రహిమోనిషా,, స్వాతి, పలు అంగన్వాడి టీచర్లు తల్లులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు,.

# అమ్మ దయతో అంతా బాగుండాలి

**- పల్లకి సేవలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**






చర్చ,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలోని జగన్నాధపురం పెద్దమ్మతల్లి గుడిలో దుర్గాదేవి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి మహాలక్ష్మి అవతారంలో దర్శనం ఇచ్చారు. కుంకుమ పూజకు హాజరైన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావుతో కలిసి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పెద్దమ్మ తల్లి దయతో అంత బాగుండాలని అందరిపై ఆమె ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ కమిటీ సభ్యులు బాదర్ల జోషి, ఓబీసీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాశ్, జిల్లా సెక్రటరీ వెంకట్ యాదవ్,అప్పారావు , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసీ లో ఘనంగాదేవిశరన్నవరాత్రి ఉత్సవాలు

**- మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టీయూసీనాయకులు!**



**చర్చ: సత్తుపల్లి: సెప్టెంబర్ 26**
సత్తుపల్లి పట్టణంలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ప్రాజెక్ట్ అధికారి నరసింహారావు , మేనేజర్ రామకృష్ణ ల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలునిర్వహించారు. ఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ , ఫిట్ సెక్రటరీ బాలాజీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం కిష్టారం ఓపెన్ కాస్ట్ శ్రీ దుర్గా దేవి అమ్మవారి సన్నిధిలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో నవరాత్రులలో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి , దసరా సంబరాలు చేసుకోవాలని తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ సింగరేణి ఉద్యోగులు మరియు కుటుంబ సభ్యులపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీతారామరాజు , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.యర్ ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి.ఆర్ – సి.హెచ.పి ) , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి ,ఆవునూరి.రాజేశ్వరరావు , డి.శ్రీనివాస్ , అఫ్రోజ్ , రాంసాగర్, నజీర్, అన్వర్, హమీద్ , కొమురయ్య , గుడిపల్లి శ్రీనివాస్ , అజ్మత్ , మేడిపల్లి శ్రీనివాస్ , ఏం.రాజశేఖర్ , తిరుమల రావు , జి.అరుణ్ ప్రకాష్ , బాజీ , సాహెబ్ , పొట్టి కిరణ్ , రామచందర్ , నరేందర్ , వి. శ్రీనివాస్ , శ్రీకాంత్ , రాజేందర్ , శ్రీధర్ , షఢక్ బాబు , ఇతర ముఖ్య నాయకులు , పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలని

**- పెత్తందార్లు, ప్రజా వ్యతిరేక పాలకులపై పోరాటాలు చేద్దాం**
**- కంచర్ల జమలయ్య**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనంగా అంతా కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. ఐలమ్మ జయంతిని పురుస్కరించుకుని స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ ధీరత్వానికి, పోరాట పటిమకు ఆమె ప్రతీక అన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం తిరుగుబాటు చేసిన ఆమె పోరాట పటిమ చిరస్మరణీయం అన్నారు. చేతికందిన వంటను దొరలు దౌర్జన్యంగా దోచుకునే ప్రయత్నం చేస్తుంటే ఆమె ప్రతిఘటించి ప్రజల్లో విప్లవ చైతన్యాన్ని నింపిందన్నారు. అప్పటి రోజుల్లోనే జనాల్లో చైతన్యాన్ని నింపి పెత్తందార్లను తరిమికొట్టిందని చెప్పారు. ఇలాంటి వీరనారిని అంతా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా హక్కులను, కార్మిక చట్టాలను కాలరాస్తోందని, ప్రజలకు శ్రేయస్కర పాలనను అందించాల్సిన ప్రభుత్వాలు ప్రజలపై పెత్తనం చేస్తూ ప్రజా ఆస్తులను లూఠీ చేస్తూ బడా కంపెనీలకు కారుచౌకగా కట్టబెడుతూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందన్నారు. ఇలాంటి పాలకులపై ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మతాలు, కూలాలపేరుతో చిచ్చురేపుతున్న కషాయి వాదులను అంతా ఏకమైన గద్దెదింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి,జిల్లా సమితి సభ్యులు భూక్య శ్రీనివాస్ నేరెళ్ల రమేష్ సిపిఐ నాయకులు ధర్మరాజు రామకృష్ణ ఎస్కే జలీల్ సోమయ్య చింతల్ రాజు బిసి సంఘం నాయకులు అజితు జంగంపల్లి రాజు నాగేలి మల్లయ్య మోహన్ ప్రసాద్ మురళి మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి ఎస్ కే. షాహిన్ తది తరులు పాల్గొన్నారు

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు .

**తక్షణమే బోనస్ 20,000 ప్రకటించేలా ప్రభుత్వం ఒత్తిడి తేవాలి.**
**కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించిన జేపీసీ**
**ఎమ్మెల్యే లు స్పందించాలి లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తాం**
**౦ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేపీసీ హెచ్చరిక**
**కార్మికులను దగా చేసిన సింగరేణి యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం**
**ఇప్పటికైనా కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు స్పందించి జీతాలు లాభాల బోనస్ పెంపుదల లో చొరవ చూపాలి**





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
శుక్రవారం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద భారీ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు బి మధు ,షేక్ షావలి, మల్లెల రామనాథం, గూడేల్లి యాకయ్య, కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి లో శుక్రవారం ప్రకటించిన లాభాల వాటాలో 36 వేల మంది కాంట్రాక్టు కార్మికులను దగా చేసిందని కేవలం 500 రూపాయలు పెంచి, చేతులు దులుపుకుందన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల ఓట్లతో గెలిచిన కోల్బెల్టు ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపడం లేదు సమాధానం చెప్పాలని అన్నారు. కాంట్రాక్టుర్మికుల వేతనాల పెంపుదల ప్రస్తావన చేయలేదని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘ ల జేఏసీ నాయకులు విమర్శించారు.. లాభాల బోనస్ లో 20000 ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ప్రకటన కోసం ఎంతో ఆశతో ఎదురుచూసిన కాంట్రాక్టు కార్మికులకు నిరాశే ఎదురైందన్నారు. బోనస్ చట్టం ప్రకారం చూసిన లాభాల్లో ఉన్న కంపెనీలు కాంట్రాక్ట్ కార్మికులకు 20 శాతం వరకు బోనస్ చెల్లించాలన్నారు. అలా చెల్లించినాకూడా ప్రతి కాంట్రాక్ట్ వర్కర్ కి 20 వేల రూపాయలు లాభాల వాటా వస్తుందనీ అన్నారు . గతంలో అనేకమార్లు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై బాధలపై సానుభూతి పలుకులు పలికిన ఇందన శాఖ మంత్రి భట్టి విక్రమార్క గానీ, జీతాలు పెంచుతామని హామీలు ఇచ్చి గెలిచిన కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు గానీ ముఖ్యమంత్రి పక్కనే కూర్చొని ఒక్క మాట కూడా మాట్లాడకుండా బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోయారనీ విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులలో ఏమి చేసిన మేమే చేయాలంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాల నాయకులు కూడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా తలకాయలు ఊపుకుంటూ వచ్చారనీ ఎద్దేవ చేశారు.సింగరేణి యాజమాన్యం దగ్గర నుండి కోట్ల రూపాయల దండుకుంటున్న ఎమ్మెల్యేలు తమ డబ్బుల కోసం కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారనీ అన్నారు. ఇది 36వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను మరోసారి మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల యొక్క శ్రమతో రక్తంతో 6395 కోట్ల రూపాయలు లాభాలు అర్జించిన సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఆ కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించడానికి చేతులు రాకపోవడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల లేకుండా ఒక్క రూపాయి కూడా లాభాలను సాధించలేని సింగరేణి యాజమాన్యం ఆ కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో సరైన వాటా ఇవ్వకుండా వేతనాలు పెంచకుండా కార్మిక చట్టాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నదనీ ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 20 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుండి కూడా సముచిత స్థాయిలో ఇవ్వకపోవడంతో కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తి అలుముకొంటుందనీ అన్నారు. ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క వేతనాలు పెంచుతామని,లాభాల వాటా పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు కూడా తీసుకోవడం. గత సంవత్సరం కాంట్రాక్ట్ కార్మికులతో పాలాభిషేకాలు చేయించుకున్న ఎమ్మెల్యేలు స్పందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, కోల్ బెల్ట్ ఎంఎల్ ఎ స్పందించి లా భాల వాటాను పునః సమీక్షించి కాంట్రాక్ట్ కార్మికులకు సముచితమైన లాభాల వాటాను ఇప్పించాలని, జి.ఒకి అదనంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు .లేనియెడల గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంఎల్ ఎ లకు పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి , ఎమ్మెల్యేలకు పడుతుందని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు భూక్యా రమేష్ సతీష్ తాండ్ర విజయ్, రాజశేఖర్ , నుణావత్ విజయ్, గూగులోత్ సక్రాం, మాతంగి రాజేష్ ,భాస్కర్, రాణి, సునీల్, రాధ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్






**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం, జిల్లాలోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్స్–టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్స్విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, విడుదలైన నిధులు, ఆన్లైన్ క్లాసులు, శిక్షణా కార్యక్రమాలు వంటి అంశాలపై వివరంగా తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై విశేష స్పందన చూపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొత్తగూడెంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్. వెంకటేశ్వరరావు హాజరై తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాలలు చేస్తున్న కృషిని ఆయన వివరించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన 14 కళాశాలల మీటింగ్స్కు విశేషమైన స్పందన లభించిందని అధికారులు తెలిపారు.

## తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

**- అదనపు కలెక్టర్ విద్యాచందన**
**- కలెక్టరేట్లో ఆరవ రోజు ఘనంగా 'అలిగిన' బతుకమ్మ**





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
"బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆడబిడ్డల గౌరవానికి ప్రతీక అని, పూలతో సృష్టించిన ఈ సాంప్రదాయ పండుగ మన సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన అన్నారు. దసరా సంబరాల్లో భాగంగా ఆరవ రోజు 'అలిగిన బతుకమ్మ' వేడుకలను ఐడిఓసి కార్యాలయంలో జిల్లా పరిషత్, జిల్లా సహకార శాఖ, ఏడి మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణం పూలతో, రంగవల్లులతో కళకళలాడింది. సాంప్రదాయ వాతావరణంలో మహిళా ఉద్యోగులు, సిబ్బంది బతుకమ్మలను అలంకరించి సమిష్టిగా పూజలు నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగిణులు, సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను ఘనంగా జరుపుకోవడం అభినందనీయం అని అన్నారు. జెడ్పీ సీఈవో నాగలక్ష్మి మాట్లాడుతూ బతుకమ్మ పండుగలో సాంస్కృతిక, సామాజిక ఐక్యత స్పష్టంగా కనిపిస్తుందని, ఈ తరహా వేడుకలు ఉద్యోగులు, అధికారులు మధ్య అనుబంధాన్ని పెంచుతాయన్నారు. పూలతో చేసిన ఈ బతుకమ్మలో ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు ఉన్న ప్రాధాన్యత కూడా మనకు గుర్తు చేస్తుంది అని చెప్పారు. అనంతరం ప్రత్యేక అతిథులుగా వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మిలు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందంగా ఆడిపాడారు. పండుగ సందర్భంగా మహిళా శక్తి, తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతిక ఐక్యత ప్రతిబింబించేలా కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మలతో పాటలు పాడటం అందరినీ ఆకర్షించింది. ఈ వేడుకల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, డిసిఓ రుక్మిణి, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుండపునేని సతీష్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

**- సుప్రీమ్ ఆటో మొబైల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**నలుగురికి సేవ చేస్తూనే ఆటో మొబైల్ రంగంలో దినదినాభివృద్ధి చెందుతున్న గుండపునేని సతీష్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుప్రీమ్ ఆటో మొబైల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగా సీతారాములు మాట్లాడుతు సేవా కార్యక్రమాల ద్వారా జిల్లా వాసులకు సుపరిచితుడైన గుండపునేని సతీష్ నలుగురి ఉపయోగ పడే విధంగా కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ పెట్టి పేద విద్యార్థులకు అండగా నిలబడ్డ విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల కార్ సర్వీస్ సెంటర్ ద్వారా ఆటోమొబైల్ రంగ వ్యాపారంలో అడుగుపెట్టి నేడు అందరికి అందుబాటులో ధరల్లో వాహన స్పేర్ పార్ట్స్ అందించాలనే సుప్రీమ్ ఆటో మొబైల్ షోరూమ్ నెలకొల్పడం అభినందనీయమని యువత సతీష్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## కుల మతోన్మాద దాడులకువ్యతిరేకంగా పోరాడుదాం.

**సిపిఐ(ఎమ్ఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శిగోకనేపల్లి వెంకటేశ్వరరావు!**







**చర్చ: సత్తుపల్లి, సెప్టెంబర్ 26**
దేశంలో జరుగుతున్న కుల మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని, మూడ విశ్వాసాలను అరికట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక ఏర్పడి 152 వ ఆవిర్భా సందర్భంగా కుల నిర్మూలన సదస్సు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ అధ్యక్షతన జరిగిన సదస్సు లో వారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో కులం వ్యవస్థ సామాజిక ప్రజాస్వామ్యకానికి ప్రత్యక్షంగా వ్యతిరేకంగాను ఆటంకం గాను ఉన్నది అదే విధంగా ఇది రాజకీయ ప్రజాస్వామ్యాన్ని కూడా పరోక్షంగా వ్యతిరేకంగాను ఆటంకంగానూ ఉన్నది ఈ కుల వ్యవస్థ మన దేశానికి ప్రత్యేకమైనది ప్రపంచంలో ఏ దేశంలో లేనటువంటి కుల వ్యవస్థలు రుగ్మతలు మన దేశంలో ఉన్నాయని, మహాత్మ జ్యోతిరావు పూలే కుల వ్యవస్థకు వ్యతిరేకంగాను దాని నిర్మూలన లక్ష్యంగాను 1873 సెప్టెంబర్ 24 సత్యశోధన సంస్థ ఏర్పరిచారని వారు అన్నారు. నేడు దేశంలో కూడా కుల మత బేధాలు చేస్తూ ఐక్యంగా ఉన్న ప్రజల మధ్యన చిచ్చు పెట్టె అందుకు రాజకీయ నాయకుల తీవ్రమైన కృషి జరుపుతున్నారని దీనిని ఎండ కట్టాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని వారు అన్నారు. నాడు బానిస వ్యవస్థ ఏర్పడినప్పుడు బానిసలు ఎటువంటి పరిస్థితి లలో కూడా స్వతంత్రులుగా గాని యాజమాన్యాలుగా గాని కావడానికి వీలులేదని శాశ్వత నిషేదాలు లేవు మన దేశంలో బానిస వ్యవస్థకు మరో రూపుమైనా వర్ణ వ్యవస్థ ఏర్పడినప్పుడు ప్రారంభం కాలంలో కొంతకాలం విది నిషేధాలు లేవు కానీ తర్వాత కాలంలో ఏ వర్ణం వాడు ఏ పని చేస్తాడు అదే చేయాలని శాశ్వత నిషేధాలు వచ్చాయిఅని వారు అన్నారు. నేడు దేశంలో కుల ఉన్మాదాల ద్వారా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని దీని అరికట్టంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని వారు అన్నారు. దేశంలో ఆదివాసి గిరిజనులపై దళితులపై మైనార్టీలపై ఆర్ఎస్ఎస్ మతోన్మాద దాడులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని దీనికి వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న, జిల్లా నాయకులు గంట శ్రీను మాట్లాడటం జరిగింది. అనంతరం నీలం రామచంద్రయ్య భవనం నుంచి పాత బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొరస వెంకటేష్, ఒగ్గు నాగిరెడ్డి,దుంప రాఘవులు, నడకుదురు భాస్కర్, కందిమల్ల నాగప్రసాద్, రెడ్డి వెంకటేష్, పాండ్ల దుర్గ, నెక్కొండ అలివేలు, పుచ్చ కృష్ణవేణి, పూచి వరలక్ష్మి, మారుతి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జల్ సంచయ్ జన్ భాగీదారీలో జిల్లా కు ప్రత్యేక గుర్తింపు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
దేశవ్యాప్తంగా వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలవడం , జిల్లా కు ప్రత్యేక గుర్తింపు రావడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న "జల్ సంచయ్ జన్ భాగీదారీ %-% 1.0" కార్యక్రమం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందడం, రూ.25 లక్షల నగదు బహుమతి లభించడం గర్వించదగిన విషయం అని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో 32000 నిర్మాణాలు చేపట్టి,29103 నీటి సంరక్షణ పనులు పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు.ఇంకుడు గుంతలు, నీటికుంటలు, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, ఊట చెరువులు వంటి వర్షపు నీటి సంరక్షణ పనులు కేవలం గ్రామీణ ప్రాంతాలనే కాకుండా పట్టణ ప్రాంతాలకు కూడా ఉపయుక్తం అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఉపాధి




హామీ పనులు, పంట నీటి కుంటలు వంటి కార్యక్రమాల్లో కూడా వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చిన ఫలితమే ఈ గుర్తింపు అని ఆయన వివరించారు.జిల్లా ప్రజల సహకారం, స్థానిక సంస్థల భాగస్వామ్యం, గ్రామీణ అభివృద్ధి సంస్థల కృషి వలన ఈ విజయాన్ని సాధించగలిగామని కలెక్టర్ అభినందించారు. నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల నిల్వ పెంపు, పంటల ఉత్పాదకతలో స్థిరత్వం సాధించడంలో ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా వర్షపు నీటి సంరక్షణ పనులను కొనసాగించి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీటి వనరుల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ సందర్భంగా తెలిపారు.

# కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజా కార్యక్రమం

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కార్పొరేట్ ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి రూపంలో అవతారమెత్తగా, ఆలయ ప్రాంగణం భక్తుల సందడి, హారతుల ఘోషలతో మారుమ్రోగింది.సాయంత్రం జరిగిన కుంకుమ పూజలో సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, కాంట్రాక్టర్ల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ ఎస్.ఇ. రాజేంద్ర ప్రసాద్, ఏ.ఈ. కరుణాకర్ రెడ్డి, జై సివిల్ రవికుమార్, మాజీ జెడ్పీ చైర్మన్



గడిపల్లి కవిత, మాజీ కౌన్సిలర్ కనుకుంట్ల పార్వతి, కనుకుంట్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బండారి రుక్మాంగదర్, పివివి సత్యనారాయణ, బొంతల శ్రీనివాస్, మొయ్య, సూర్యనారాయణ, సూరపనేని భాస్కర్, సోమశేఖర్, రంగయ్య శెట్టి, సాయి ప్రసాద్, కాపు మధు తదితరులు పాల్గొన్నారు.సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు సమష్టిగా నిర్వహించిన ఈ కుంకుమ పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగింది.

# ఆర్టీసీ బస్సులలో ప్రయాణించండిబహుమతులు పొందండి.

**- సత్తుపల్లిడిపోమేనేజర్. ఊటుకూరి.సునీత!**

**చర్చ: సత్తుపల్లి, సెప్టెంబర్ 26**
దసరా పర్వదినం సందర్భంగా డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఎసి ,మరియు అన్ని రకాల ఏసి బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులకు లక్కీ డిప్ ద్వారా ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 27వతారీఖు నుండి అక్టోబర్ 6 వ తేదీ వరకు ఏ రోజైనా ప్రయాణం చేసి టికెట్ వెనకాల మీ పేరు, ఫోన్ నెంబర్లు రాసి బస్ స్టేషన్లలోఏర్పాటుచేసినలక్కీడిప్ బాక్స్ లలో వేయాలని ఆమె కోరారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ గారి ఆదేశానుసారం, ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ సూచనలతో




సత్తుపల్లి, వి.ఎం.బంజర, కల్లూరు,అశ్వరావుపేట బస్టాండ్లలో ప్రత్యేకంగా లక్కీ డిప్ బాక్సులను ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. రీజియన్ పరిధిలో లక్కీ డిప్ ద్వారా మూడుబహుమతులు అందించనున్నట్లు ఆమెవివరించారు. మొదటి బహుమతి 25వేల రూపాయలు, రెండవ బహుమతి 15వేల రూపాయలు, మూడవ బహుమతి 10 వేల రూపాయలు గా ఉన్నతాధికారులు నిర్వహించడం జరిగిందని, దసరా పండుగ వేళ ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో(డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఎసి, అన్ని రకాల ఏ.సి బస్సులలో) ప్రయాణించి ప్రత్యేక బహుమతులు పొందవచ్చునని ఆమె తెలిపారు.

# మనువాదాన్ని వ్యతిరేకిద్దాం - మహిళా హక్కులకై ఉద్యమిద్దాం (ఐద్వా)

**ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు శీలం కరుణ,**
**జిల్లా కమిటీ సభ్యులు చెరుకు రత్నకుమారి**

**చర్చ: సత్తుపల్లి, సెప్టెంబర్ 26**మనువాదాన్ని వ్యతిరేకిద్దాం, మహిళా హక్కులకై ఉద్యమిద్దమని ఐద్వా రాష్ట్ర నాయకురాలు శీలం కరుణ జిల్లా నాయకులు చెరుకు రత్నకుమారి పిలుపునిచ్చారు. స్థానిక రావి వీర వెంకయ్య భవన్ లో ఐద్వా సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మహిళా హక్కులు కోసం పోరాడిన పోరాటాల ప్రతిభమిస్తూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శీలం కరుణ చెరుకు రత్నకుమారి సమాజంలో రోజురోజుకు మహిళలపై అత్యాచాలు హింసలు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టే దానికోసం ప్రభుత్వాలు సక్రమమైన చర్యలు తీసుకోవట్లేదని, చట్టాలను పకడ్బందీగా అమలు చేయట్లేదని వారన్నారు. ఆడవాళ్ళను వంటింటి కుందేలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చూస్తుందని, ముఖ్యంగా బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలం ఆడవాళ్లను మరింత చులకనగా చూస్తూ మనువాద సిద్ధాంతాన్ని




ప్రచారం చేస్తున్నాయని వారన్నారు. అందుకే మనువాద సిద్ధాంతాన్ని వెనక్కి కొట్టాలని, ఆడవాళ్లు అన్ని రంగాల్లో ముందుకు రావాలని వాళ్ళు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆనాటి బతుకమ్మ ఉత్సవాల పౌరుషాన్ని, పోరాటాలను గుర్తించు కొని నేటి మహిళలు ఉద్యమాలకు రావాలని వారి పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు కనువిప్పు కలిగేలాగా పట్టణ లో గ్రామాల్లో మహిళా హక్కుల ప్రతిభమించిన బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలని వారి పిలుపునిచ్చారు. బతుకమ్మకు చీరలపంచడం కాదని ఆడవాళ్ల బ్రతుకులు మారే విధంగా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించా లని వారి డిమాండ్ చేశారు. ఈ బతుకమ్మ కార్యక్రమంలో ఐద్వా వ నాయకులు చెరుకు రత్నకుమారి, పుష్పవల్లి, ప్రభావతి, రజిని, సుశీల, సీతారత్నం ,లక్ష్మీదేవి ,పార్వతి, నాగమణి ,ఎల్లమ్మ, పద్మ సత్యవతి, జమలమ్మ ,సునీత వెంకటేశ్వరావు, సిపిఎం పట్టణ నాయకులు, భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థ ఎన్నికలకు సర్వం సిద్ధం

**- నల్గొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి**



**చర్చ.. ప్రతినిధి నల్గొండ జిల్లా..**
గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణకై నియమించబడిన నోడల్ అధికారులు వారి విధులలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వర్తించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు.శుక్రవారం తన చాంబర్లో గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఆయన గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధత సమావేశాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, ముఖ్యంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి



అమలు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ట్రాన్స్పోర్ట్ ,ఎన్నికల వ్యయ నిర్వహణ, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన నియమావళి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నోడల్ అధికారులుగా నియమించబడిన శాఖల అధికారులు వారి శాఖలో పనిచేసే సిబ్బంది సేవలను ఎన్నికలలో వినియోగించుకోవాలని చెప్పారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎక్కడ అపోహలకు తావివ్వ వద్దని అన్నారు.జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కాగా గ్రామపంచాయతీ నోడల్ అధికారులుగా ఈ క్రింది అధికారులు నియమించబడ్డారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారి, బిక్షపతి , బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ నోడల్ అధికారిగా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి సుజాత, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారిగా నల్గొండ ఆర్డిఓ, సిపిఓ వై. అశోక్ రెడ్డి, ఎన్నికల వ్యయ నిర్వహణ నోడల్ అధికారిగా డిసిఓ పత్యా నాయక్, ఎన్నికల పరిశీలకుల నోడల్ అధికారిగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వి. రమేష్ ,బ్యాలెట్ పత్రాల నోడల్ అధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, మీడియా కమ్యూనికేషన్ నోడల్ అధికారిగా డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, హెల్ప్ లైన్ కంప్లైంట్స్ నోడల్ అధికారిగా జిల్లా జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, నివేదికల నోడల్ అధికారిగా డిపిఓ కార్యాలయ ఏవో ఎస్ కృష్ణను జిల్లా కలెక్టర్ నియమించారు.

# తాటిపూడి గ్రామాభివృద్ధికి యువ నాయకుడు జవ్వాజి నాగరాజు ముందడుగు



**చర్చ,వైరా** మండలంలోని తాటిపూడి గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో గ్రామానికి చెందిన జవ్వాజి నాగరాజు తన సొంత ఖర్చులతో పంచాయతీ పారిశుద్ధ ట్రాక్టర్ లో డిజిల్ పోయించి వారానికి రెండు రోజులకోసారి గ్రామంలోని ప్రతి వార్డుల్లో పంచాయతీ ట్రాక్టర్ ను పంపించి చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి సామాజిక బాధ్యతను నిర్వర్తించారు. గ్రామంలో ఇటీవల కాలంలో దోమలు స్వైర విహారం చేస్తుండగా పంచాయతీ సిబ్బందిని అలర్ట్ చేసి ఫాగింగ్ వంటి యంత్రాలు కూడా తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించి ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమానికి జవ్వాజి నాగరాజు, తాత నిర్మల, దుగ్గిరాల శీను, జవ్వాజి వెంకటేశ్వరరావు, పిడియాల వినోద్, జవ్వాజి ఆంజనేయరావు, పంచాయతీ సెక్రెటరీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపూడి లో ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి

**చర్చ(వైరా మేజర్ న్యూస్):-** మండల పరిధిలో గొల్లపూడి గ్రామంలో తెలంగాణ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ 130వ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సేవా సంఘం జిల్లా కార్యదర్శి ఈలప్రోలు వెంకటప్పయ్య చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లపూడి రజక సేవా సంఘం గ్రామ అధ్యక్షుడు తిరుమలదాస్ రామకృష్ణ,రజక కుటుంబ సభ్యులు జీడిమెట్ల పుల్లారావు, గుగ్గిళ్ళ వేణు, గుగ్గిళ్ళ వంశీ, తిరుమల దాస్ మనిధర్ గ్రామ పెద్దలు వదినేపల్లి శ్రీనివాసరావు, షేక్ జానీ, దొబ్బల వినయ్, మల్లెలనాగరాజ్,కొర్లగుంట మురళి,చింతల రామకృష్ణ,షేక్ కరిముల్లా,షేక్ లాల్ అహ్మద్,చికెన్ కొట్టు నాగేశ్వరావు బొమ్మిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# తిమింగలాలు తిరిగే తీరంలో

బెగ్గర్స్ కాలనీలో ఆకలి నిద్ర లేసింది. శారీరక-మానసిక అవిటి దేహాలను ఈడ్చుకుంటూ బిచ్చమెత్తుకోటానికి ఎళ్తుంరు ఆడున్న బిచ్చగాళ్లు. ఇరువై ఏండ్ల చంద్రి గుడా ఒడి ఉయ్యాలలో తన ఆర్నెల్ల బిడ్డను వడుకోవెట్టుకొని భిక్షాటనకు బయల్దేరింది. ఎన్కంగ తోకాడిస్తు పులిరాజు. నాలుగు గుడిసెలు దాటంగనే ఊతకర్రతో కుంటుకుంటు మెల్లకన్ను గుర్విగాడు ఎదురైండు. వానికి ముప్పయ్యేండ్లు ఉంటయిగని లగ్గం కాలే. పెనిమిటి సచ్చివొయి ఒంటరిగ ఉంటున్న చంద్రి మీన మనసువడ్డడు.చంద్రికాడికొచ్చి.. "చంద్రీ! నేను చెప్పింది ఆలోచించినవా? నువ్వంటే నాకు శానా ఇష్టవే! మనం లగ్గం చేస్కుందం! నిన్ను, నీ బిడ్డను మంచిగ సూస్కుంటనే!" అన్నడు.మునుపు గుడా రెండుమూడు సార్ల ఇట్లనే అన్నడు."నాతోని కాదులే గని ఇంకెవల్లనన్న సూస్కో!" అంది చంద్రి."అట్లనమాకే చంద్రి! నిన్ను కూకోవెట్టి సాత్తనే! అమ్మతోడు నన్ను నమ్ము!" అంటు చంద్రి చేయి వట్టుకొని.. తన నెత్తిన వెట్టుకొని ఒట్టేసుకోవోయిండు. గంతే%ా%ఎక్కమ్మున పులిరాజు 'భౌ భౌ!' అంటూ రెండు కాళ్లెత్తి గుర్విగాని మీదికి పులిలా దుంకవోయింది. తప్పించుకోవోయిన గుర్విగాడు కింద వడ్డడు."రేయ్ రాజూ ఆగు!" అంది చంద్రి.గుర్విగాడు మెల్లిగా లేసి ముఖం మాడ్చుకొని ఎల్లివోయిండు.గస వెడ్తున్న పులిరాజు తల నిమిరి 'పోదం పా!' అన్చెప్పి.. ఆటో అడ్డా కాడికొచ్చింది చంద్రి.బిడ్డను జాగ్రత్తగా వట్టుకొని అక్కడ రెడీగ ఉన్న షేరింగ్ ఆటో ఎక్కి కూకుంది. పులిరాజు గుడా ఆటోలకు దుంకి చంద్రి కాల్ల కాడ కూకుంది. గుర్విగాడు గూడ అప్పుడే వచ్చి డ్రైవర్ పక్కన కూకుండు. ఆటో నిండంగనే డ్రైవర్ ఆటోను ముందుకు వోనిచ్చిండు.ఆటో కుదుపులకు, రోడ్డుపై హారన్ల మోతలకు ఏడ్పందుకున్న బిడ్డకు చనుబాలు అందించింది. బిడ్డకు పాలువడ్తున్న చంద్రికి సచ్చివోయిన అమ్మ యాదికొచ్చింది. బిచ్చమెత్తుకోను వోయేటప్పుడు అమ్మ గుడా తనకు ఇట్లనే పాలు పట్టి ఉంటది అనుకుంది. అమ్మ ఇప్పుడు బతికి లేదు. తమని ఇడ్సివెట్టి ఎటో ఎల్లివొయిన అయ్య యాదికచ్చి చంద్రి కళ్లల్ల నీళ్లు తిరిగినయి. చంద్రి ఆలోచనలు ఎనకటి రోజులల్లకు వొయినయి. గప్పుడు చంద్రికి పదేల్లుంటయి. బెగ్గర్స్ కాలనీ పక్కనున్న వీధి బళ్లే నాలుగో క్లాసు సద్వుకుంటంది. అమ్మ, అయ్య గిదే యాలకు బడికాడ తననొదిలి అడుక్కోటానికి వోయేటోల్లు. అయ్యకు ఓ కాలు ఓ చేయి లేదు. అమ్మ బాగనే ఉంది గని కాళ్లకు దెబ్బలు తగిలినట్టు కట్లు కట్టుకొని అడుక్కోనేది. అమ్మకు చీప్ లిక్కరు, కల్లు, గంజాయి తాగుడు అలవాటు. పరాయి మొగోల్లతో కల్సి తాగి ఏ అద్దరాత్రో వచ్చేది. అయ్య జేబిల డబ్బుల్ని దొబ్బుక వొయి గుడా తాగేది. అయ్య ఎంతో నచ్చచెప్పి సూసిండు. అమ్మ మారకపోంగా.. ఫుల్లుగ తాగొచ్చి అయ్యనే కొట్టేది. కాలు, చేయి లేని అయ్య ఏం చేయలేక దెబ్బలు తిని ఊకునేటోడు. అమ్మ ప్రతిరోజూ తాగొచ్చి చేసే రచ్చను తట్టుకోలేక.. అయ్య ఇల్లిడ్సివెట్టి ఎటో ఎల్లివోయిండు. మల్ల తిరిగి రాలే. జీవుల గోస పట్టని కాలం పగలు రాత్రులను ఎనక్కి నెట్టుకుంట నడుస్తనే ఉంది.

అందరు ఆడివిల్లల తీర్గనే చంద్రి గూడ ఎదిగింది. వయసుకొచ్చింది. కాలనీకి కొత్తగా వచ్చి ఆటో నడ్పుకుంటున్న లచ్చుంగాడు.. చంద్రిని రోజు సూస్తుండేటోడు. ఒక రోజు వాళ్లమ్మను కలిసి.."అక్కా! చంద్రి అంటే నాకు బవు ఇష్టం! నాకు నా అనే వోల్లు ఎవ్వరు లేరు! నూ ఒప్పుకొంటే చంద్రిని లగ్గం జేస్కుంట!" అని అడిగిండు. నడిపేది కిరాయి ఆటోనే అయినా బాగనే సంపాయిస్తడు. అడిగిన వారం రోజుల్లోనే.. చంద్రిని లచ్చుంగానికిచ్చి లగ్గం జేశింది అమ్మ. ముగ్గురూ ఒక్కతానే ఉంటున్నరు. కాపురం మంచిగనే నడుస్తోంది.తెల్లార్తుంది చీకటి వడ్తోంది. అమాస పున్నాలు వొస్తున్నయి వోతున్నయి. కాలం గిర్రున తిరుగుతనే ఉంది.అమ్మ తాగుడు మానలేదు. పిచ్చిదాన్లెక్క తయారైంది. అప్పుడప్పుడు లచ్చుంగాడే కంపొండు కల్లు తెచ్చిచ్చేటోడు. తాగి బువ్వ గూడ తినకుండ వడుకునేది. ఆరోగ్యం మొత్తం ఖరాబ్జేస్కుంది. మూలిగే నక్క మీన తాటిపండు వడ్డట్టు.. ఒకనాడు జొరమొచ్చి మంచాన వడింది. ఇంగ లేవనేలే. అట్టనే సచ్చివోయింది.అందరు ఆడివిల్లల తీర్గనే చంద్రి గూడ ఎదిగింది. వయసుకొచ్చింది. కాలనీకి కొత్తగా వచ్చి ఆటో నడ్పుకుంటున్న లచ్చుంగాడు.. చంద్రిని రోజు సూస్తుండేటోడు. ఒక రోజు వాళ్లమ్మను కలిసి.."అక్కా! చంద్రి అంటే నాకు బవు ఇష్టం! నాకు నా అనే వోల్లు ఎవ్వరు లేరు! నూ ఒప్పుకొంటే చంద్రిని లగ్గం జేస్కుంట!" అని అడిగిండు. నడిపేది కిరాయి ఆటోనే అయినా బాగనే సంపాయిస్తడు. అడిగిన వారం రోజుల్లోనే.. చంద్రిని లచ్చుంగానికిచ్చి లగ్గం జేశింది అమ్మ. ముగ్గురూ ఒక్కతానే ఉంటున్నరు. కాపురం మంచిగనే నడుస్తోంది.తెల్లార్తుంది చీకటి వడ్తోంది. అమాస పున్నాలు వొస్తున్నయి వోతున్నయి. కాలం గిర్రున తిరుగుతనే ఉంది.అమ్మ తాగుడు మానలేదు. పిచ్చిదాన్లెక్క తయారైంది. అప్పుడప్పుడు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసినభూ నిర్వాసితులు



నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రైతులకు భూమితో భావోద్వేగ సంబంధం ఉంటుందని, ఆ బంధాన్ని గౌరవించాలని ఆయన అన్నారు. పార్టీ, ప్రభుత్వం కంటే ప్రజలే తనకు ముఖ్యమని, ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ పనిచేస్తానని చెప్పారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు వల్ల భూ నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, రహదారి వెళ్లే దక్షిణ భాగంలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చర్చలు జరుపుతున్నట్లు కోమటిరెడ్డి తెలిపారు. ఈ సమస్యపై చాలా మంది ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అధికార పార్టీలో ఉన్నప్పటికీ తాను ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడతానని ఆయన స్పష్టం చేశారు. పదవి కిరీటం కాదని, అది ఒక బాధ్యత అని, ధర్మం, న్యాయం వైపు తాను ఎప్పుడూ ఉంటానని ఆయన అన్నారు. మునుగోడు నియోజకవర్గంలో సగం భాగం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు పరిధిలోకి వస్తుందని కోమ టిరెడ్డి తెలిపారు. రహదారి అలైన్‌మెంట్ మార్పు విషయంలో రైతులకు సరైన వివరణ ఇచ్చి, వారిని ఒప్పించి నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతిపక్షాలు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని, కానీ తాము ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తామని ఆయన అన్నా రు. ఆర్ఆర్ఆర్ వెళ్లే నియోజకవర్గాల ఎమ్మెల్యేలంతా కలిసి ముఖ్యమంత్రితో ఈ విషయమై చర్చిస్తామని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.

## పార్టీని నాశనం చేసేందుకు బీర్ల ఐలయ్య కుట్ర



హైదరాబాద్, సెప్టెంబర్ 26: తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరో సారి రచ్చకెక్కాయి. ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్యపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీని నాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో కొందరు బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నారని బీర్ల ఐలయ్యను పరోక్షంగా విమర్శించారు. మీ బంధుత్వం కోసం కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టకండంటూ బీర్ల ఐలయ్యకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడితే మాత్రం.. నాయకులు, కార్యకర్తలు తగిన విధంగా బుద్ధి చెబుతారంటూ బీర్ల ఐలయ్యను మందుల సామేల్ తీవ్రంగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి.. రాజకీయ వ్యభిచారం చేస్తే మంచిదంటూ ప్రభుత్వ వీప్ ఐలయ్యకు ఎమ్మెల్యే మందుల సామేల్ సూచించారు. సెప్టెంబర్ 27వ తేదీన ఎన్నికలు జరగనున్న మూడు డైరెక్టర్ల స్థానాల్లో రెండు చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు, ఒక చోట బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించుకునేలా ఇరు పార్టీ ఒప్పందం కుదుర్చుకున్నాయనే ప్రచారం సాగుతోంది. బద్ధ శత్రువులుగా ఉన్న అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య కుదిరిన ఈ ఒప్పందం ప్రస్తుతం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మదర్ డైయిరీ పాలకవర్గం డైరెక్టర్ల స్థానాలకు ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. అదే రోజు ఓట్ల లెక్కింపు జరిపి విజేతలను ప్రకటించనున్నారు.

## భారీ వర్షాలపై సీఎం సమీక్ష కీలక ఆదేశాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 26: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాల ంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ బృందాలు రంగలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

## సుప్రీంకోర్టు కీలక తీర్పు.. ఓటుకు నోటు కేసులో మత్తయ్యకు ఊరట





న్యూఢిల్లీ: ఓటుకు నోటు కేసు వ్యవహారంలో జరూసలేం మత్తయ్యకు ఊరట లభించింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ని సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. జరూసలేం మత్తయ్యపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను తెలంగాణ హైకోర్టు గతంలో క్వాష్ చేసింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ఈ కేసుపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం హైకోర్టు నిర్ణయాన్ని సమర్థించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టిపారేసింది. 2016లో సుప్రీంకోర్టులో పిటిషన్‌ఓటుకు నోటు కేసుకు సంబంధించి జరూసలేం మత్తయ్యపై 2016లో ఎఫ్ఐఆర్ నమోదు అయింది. ఈ ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఏసీబీ 2016 జులై 6వ తేదీన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి వాదనలు వినిపించారు. ఈ కేసులో ఏ2గా ఉన్న సెబాస్టియన్, ఏ4 మత్తయ్యలు దాదాపుగా ఇరవై సార్లు ఫోన్లలో సంభాషించుకున్నారని కోర్టుకు తెలిపారు. దానిపై దర్యాప్తు జరగాల్సిన అవసరం ఏంతైనా ఉందని అన్నారు. మత్తయ్యను విచారించాల్సిన అవసరాన్ని పరిగణనలోకి తీసుకోకుండా హైకోర్టు కేసును కొట్టివేసిందని చెప్పారు. ఈ వాదనను మత్తయ్య తరఫు న్యాయవాది ఖండించారు. ఆయన క్రైం సీన్‌లో లేరని, కేసులో ఇరికించారని చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం తీర్పును వాయిదా వేసింది. శుక్రవారం తుది తీర్పును వెలువరించింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. తెలంగాణ ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను కొట్టి పారేసింది. దీంతో మత్తయ్యకు ఊరట లభించింది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక - అభ్యర్థిని ఖరారు చేసిన బీఆర్ఎస్



హైదరాబాద్, సెప్టెంబర్ 26:జూబ్లీహిల్స్‌ఉపఎన్నికకు భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాగంటి సునీతా గోపీనాథ్ పేరును ప్రకటించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉపఎన్నికకు పార్టీ అభ్యర్థిగా ఆయన సతీమణి సునీత పేరును బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించారు. పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీహిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతకే ప్రాధాన్యత ఇస్తూ అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు బీఆర్ఎస్ తెలిపింది. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గౌరవిస్తూ, జూబ్లీహిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు గోపీనాథ్ కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ ప్రకటించింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాం శంగా మారింది. ముఖ్యంగా హైదరాబాద్ నగర రాజకీయాల్లో ఈ స్థానం కీలకంగా ఉండటంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమ శక్తిసామర్థ్యాలన్నీ కూడగట్టుకుంటున్నా యి. ఇది కేవలం ఉపఎన్నిక మాత్రమే కాకుండా మూడు ప్రధాన రాజకీయ పార్టీలకు ప్రతిష్ఠాత్మక పోరాటంగా భావిస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూన్? నెలలో మరణించిన విషయం తేలిసందే. దీంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అవసరం ఏర్పడింది. గోపీనాథ్‌పై నమ్మకంతో : తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై మాగంటి సునీత ఆనందం వ్యక్తం చేశారు. గోపీనాథ్‌పై నమ్మకంతో, తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అభ్యర్థిగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. ఈ అవకాశం ఇచ్చిన కేసీఆర్, కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానన్నారు. మనకే గెలిచే అవకాశాలు : త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు పలువురు నాయకులతో ఆయన సమావేశమ య్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ బైఎలక్షన్. ప్రకటించారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకే సునీతకు అవకాశం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థనేతగా, మాగంటి గోపీనాథ్ నిబద్ధతను పరిశీలించామని కేసీఆర్ పేర్కొన్నారు. అన్నింటిని గమనించి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు గౌరవాన్నిస్తున్నా న్నారు. గోపీనాథ్ ఆకస్మిక జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలిచారు. 2023 ఎన్నికల్లోనూ విజయం సాధించారు. 2025, జూన్ 8వ తేదీన గుండె పోటు కారణంగా ఆయన చనిపోయారు. జూన్ 5వ తేదీన ఆయన గుండెపోటుతో ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. ఆయన్ని బతికించడానికి వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. చికిత్స పొందుతూ జూన్ 8వ తేదీన తుదిశ్వాస విడిచారు. గోపీనాథ్ మరణం నేపథ్యంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీకి ఉప ఎన్నిక అనివార్యం అయింది. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు : జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికలో గెలుపొందేందుకు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు శక్తియుక్తులన్నీ కూడగట్టుకుంటున్నాయి. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు బీఆర్?ఎస్? గట్టిగా ప్రయత్నిస్తుం ది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్? సతీమణి మాగంటి సునీతను అభ్యర్థిగా ప్రకటించారు. హైదరాబాద్? అన్ని నియోజకవర్గాల్లో విజయ కేతనం ఎగురవేసిన గులాబీ పార్టీ, ఫిరాయింపులు, కంటోన్మెంట్? ఉపఎన్నికలో స్థానాలను కోల్పోయింది. కానీ ఈసారి మాత్రం ప్రభుత్వ వైఫల్యాలను ఆసరాగా చేసుకుని ఎన్నికల్లో దూసుకెళ్లాలని ప్రయత్నిస్తుంది. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, ఫించను, మహిళలకు రూ.2,500 వీటన్నింటినీ ఎన్నికల్లో ప్రజలకు తెలియజేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తుంది.

## జంట జలాశయాలకు భారీ వరద అప్రమత్తమైన అధికారులు




హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతునా ్నయి. హైదరాబాద్ నగరంలో నిన్న సాయంత్రం నుంచి వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తోంది. శుక్రవారం ఉదయం 6 గంటల ప్రాంతం నుంచి 8 గంటల వరకు భారీ వర్షం కురిసింది. ఓ గంట తర్వాత మళ్లీ భారీ వర్షం పడింది. భారీ వర్షాల నేపథ్యంలో జన జీవనం అస్తవ్యస్తం అయింది. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపించాయి. అంతేకాదు.. జంట జలాశయాలు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లకు భారీ వరద నీరు వచ్చి చేరింది. దీంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల గేట్లను ఎత్తివేశారు. రెండు జలాశయాలకు సంబంధించి 4 గేట్ల చొప్పున తెరిచారు. మూసీకి వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతూ ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అధికారులు అప్రమత్తం చేశారు. నేడు, రేపు హైదరాబాద్ నగరంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అలర్ట్ చేశారు. నగరంలో వరదలు వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ హై అలర్ట్‌లో ఉండాలని ఆదేశించారు. ఇక, తెలంగాణలోని ములుగు, కరీంనగర్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జగిత్యాల, మహబూబాబాద్, నిజామాబాద్, వరంగల్, సిరిసిల్లా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎమ్‌డీ వెల్లడించింది.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు సూపర్ న్యూస్




హైదరాబాద్: ఇంటి నిర్మాణ ఖర్చులు పెరిగిపోవడంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సాయం చేసేందుకు పలు నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికే ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరం అయ్యే ఇసుకను తక్కువ ధరకే అందించాలని, లబ్ధిదారులపై ఆర్థిక భారం ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో లబ్ధిదారుల సమస్యలు, ఇతర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉపాధీ హామీ పథకాన్ని అనుసంధానిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 90 రోజుల పాటు పనులు : లబ్ధిదారుల సమస్యలతో పాటు కూలీల కొరత, అధిక వ్యయాలు ఇతర ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాదు దీనికి అనుగుణంగా ప్రతి ఇంటి నిర్మాణంలో ఉపాధి పథకం కింది 90 రోజుల పాటు పనులు నిర్వహించేందుకు అనుమతిస్తూ పంచాయతీరాజ్ శాఖ తాజాగా గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉపాధి కూలీకి రోజుకు రూ.307 వేతనం ఇస్తున్నారు. 90 రోజులకు గాను వారికి రూ.27,630 వరకు ప్రయోజనం కలగనుంది. ఇంటి నిర్మాణంలో భాగంగా బేస్?మెంట్? స్థాయి వరకు 40 రోజులు, స్లాబ్? వరకు 50 పని దినాలను నిబంధనల మేరకు వినియోగించుకోవచ్చు. పంచాయతీరాజ్? శాఖ సూచన : ఎంపీడీవో అధికారులు అర్హులైన లబ్ధిదారుల జాబితాను తయారు చేసి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారుల నుంచి అనుమతి పొందాలి. అలాగే ఆ జాబితాను గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్?కు పంపించాలి. ఉపాధి హామీ ఇందిరమ్మ ఇళ్లను అనుసంధానం తర్వాత నిర్మాణ పనులు పూర్తి కాకుండా మిగతా పనులు జరపొద్దని పంచాయతీరాజ్ శాఖ సూచించింది.

## మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కానీ గెలిస్తే ఎమ్మెల్యే సామేల్ సంచలన ఆరోపణలు




హైదరాబాద్: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన ఆరోపణలు చేశారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో తమ జిల్లా నేతలు కొందరు తో పొత్తుపెట్టుకున్నాం ని మండిపడ్డారు. బంధుత్వాల కోసం కాంగ్రెస్‌ను బలిచేయొద్దని విమర్శించారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కానీ గెలిస్తే నైతిక బాధ్యత వహిస్తూ బీర్ల ఐలయ్య రాజీనామా చేయాలన్నారు. కాంగ్రెస్ ఓడితే నేతలకు కార్యకర్తలే బుద్ధిచెబుతారన్నా రు. ఇప్పటివరకు వరంగల్ కాంగ్రెస్‌లో నెలకొన్న కుంపట్లు నల్లగొండ జిల్లాకు పాకినట్టు కనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై సొంత పార్టీకి చెందిన ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన ఆరోపణలు కాంగ్రెస్ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. . మదర్ డెయిరీ ఎన్నికల్లో తమ జిల్లా నేతలు కొందరు %దీ=రా%తో పొత్తుపెట్టుకున్నారన్న సామేల్.. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నైతిక బాధ్యత వహిస్తూ బీర్ల ఐలయ్య రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం సంచలనంగా మారింది. జిల్లాలోని మదర్ డైరీ ఎన్నికలు ఈ మొత్తం వ్యవహారానికి కారణంగా తెలుస్తోంది. ఈనెల 27న ఎన్నికలు జరగనున్న మూడు డైరెక్టర్ల స్థానాల్లో రెండు చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు, ఒక చోట బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించుకునేలా ఒప్పందం జరిగిందనే ఊమందుల సామేల్‌కు ఆగ్రహం తెప్పించాయి. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని రెండు జనరల్ డైరెక్టర్ స్థానాలకు ఐదుగురు పోటీ పడుతున్నారు. వీరిలో మంచాల ప్రవీణ్‌రెడ్డికి ఎమ్మెల్యే మందుల సామేల్ మద్దతు ప్రకటించారు. అయితే జిల్లాకు చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు.. ఒక డైరెక్టర్ పదవి కోసం బీఆర్ఎస్ నేతలతో ఒప్పందం కుదుర్చుకున్నారనే ప్రచారంపై సామేల్

## తెలంగాణలో మరో కొత్త పథకం




హైదరాబాద్: వచ్చే విద్యా సంవత్సరం నుంచే తమిళనాడు రాష్ట్రం అవలంబిస్తున్న విధానాన్ని అనుసరించి.. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విద్యలో నూతన సంస్కరణల దిశగా చేపట్టిన ఈ నిర్ణయం పేద విద్యార్థుల ఆకలి సమస్యను తగ్గించడమే కాకుండా.. స్కూల్ డ్రాప్‌ఔట్‌లను తగ్గించగలదని భావిస్తున్నారు. చెన్నైలో జరిగిన 'విద్యా పునరుజ్జీవన వేడుక'లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ( తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌తో కలిసి విద్యా విధానాలపై చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రిజర్వేషన్ల విషయంలో తమిళనాడు మాజీ సీఎం కరుణానిధి తీసుకున్న నిర్ణయాలు సామాజిక న్యాయానికి దారితీశాయని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం.. ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం కలిపి మొత్తం 69 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్టు స్పష్టం చేశారు. విద్యపై ఖర్చు అనేది దానం కాదని, అది ప్రతి విద్యార్థి హక్కు అని పేర్కొన్నారు. తెలుగు%-%తమిళుల మధ్య ఉన్న శతాబ్దాల నాటి స్నేహ బంధాన్ని గుర్తు చేస్తూ.. రెండు రాష్ట్రాలు వేర్వేరు రంగాల్లో అభివృద్ధి సాధించిన విషయాన్ని వివరించారు. తమిళనాడు తయారీ పరిశ్రమలలో ముందంజలో ఉంటే.. తెలంగాణ ఐటీ, ఫార్మా రంగాలలో విశేష ప్రగతి సాధించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నూతన విద్యా విధానంలో పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి విద్యార్థుల్లో నైపుణ్యాలు, క్రీడాస్ఫూర్తి పెంపొందించాలనే సంకల్పంతో ముందుకెళ్తోంది. 100 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ స్థాపించి... అన్ని వర్గాల విద్యార్థులను ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికి చర్యలు

# అన్నమయ్య జిల్లాలో 2621 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ




**అన్నమయ్య జిల్లా :** వ్యవసాయశాఖ అధికారి శివనారాయణరాయచోటి: అన్నమయ్య జిల్లాలో 2621 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉన్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివనారాయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు సరిపడే యూరియా అందుబాటులో ఉందని రైతులు అపోహలకు గురికావద్దని తెలియజేశారు. జిల్లాలో ప్రైవేట్ డీలర్ల వద్ద 83 దుకాణాల్లో 967 మెట్రిక్ టన్నులు, 211 రైతు సేవా కేంద్రాల్లో 1654 మెట్రిక్ టన్నులు యూరియా ఉందన్నారు. అవసరమున్న చోట 24 గంటల్లో అందుబాటులోకి తెస్తామన్నారు. యూరియా ఎక్కువ మొత్తంలో రైతులు కొనుగోలు చేయరాదని తెలియజేశారుసమయానుకూలంగా కావాల్సిన నిల్వలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. పంటలకు అవసరమైన మోతాదు కన్నా ఎక్కువ యూరియా వాడటం వల్ల చీడపీడలు ఎక్కువగా ఆశించి పిచికారీ ఖర్చులు పెరగడంతో పాటు దిగుబడి, నాణ్యత కూడా తగ్గుతుందన్నారు. రైతులు జీవన అయిన అజిటో బ్యాక్టీరియా, అజొల్లా, రైబోజియం, మొదలగునవి వాడాలని తెలిపారు.

# శ్రీవారి లడ్డూ కల్తీ కేసులో కీలక పరిణామం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీటీడీ మాజీ ఛైర్మన్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్నప్పన్నకు సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. చిన్నప్పన్నకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ముగ్గురి సభ్యుల ధర్మాసనం శుక్రవారం నోటీసులు జారీ చేసింది. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో సుప్రీంకోర్టు చెప్పిన వారిని కాకుండా.. మరొకరిని సిట్‌లో నియమించారంటూ వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్నప్పన్న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ జరిపి.. చిన్నప్పన్నకు లంగా తీర్పు వెలువరించింది. అయితే ఈ అంశంలో హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. దీంతో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం స్టే విధించింది

# వైసీపీ కీలక నేత కేసును సీబీఐకి అప్పగించిన హైకోర్టు




**అమరావతి, సెప్టెంబరు 26 :** వైసీపీకి చెందిన తాడేపల్లి నేత సవింద్ర రెడ్డి పిటిషన్‌పై (శుక్రవారం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు లో విచారణ జరిగింది. విచారణ అనంతరం సవింద్ర రెడ్డి అక్రమ నిర్బంధం కేసు ను ఏపీ హైకోర్టు సీబీఐకి అప్పగించింది. పోలీసులు చెప్పిన వైఖరికి, టవర్ లొకేషన్‌కు అసలు సంబంధం లేదని వ్యాఖ్యానించింది న్యాయస్థానం. అయితే, తాడేపల్లికి చెందిన సవింద్ర రెడ్డిని పోలీసులు అక్రమంగా నిర్బంధించారని హైకోర్టులో ఆయన సతీమణి హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై విచారణ జరిపింది హైకోర్టు.సవింద్ర రెడ్డిపై గంజాయి కేసు ఉందని పోలీసులు చెప్పారు. అయితే హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ జరిపి అతనిని వెంటనే ఫ్రీగా వదిలివేయాలని ఆదేశించింది హైకోర్టు. (శుక్రవారం) సవింద్ర రెడ్డిని న్యాయస్థానంలో హాజరు కావాలని ఆదేశించింది హైకోర్టు. అయితే అతని మొబైల్ టవర్ లొకేషన్‌కు, పోలీసులు చెప్పే వైఖరికి సంబంధం లేదని భావించింది న్యాయస్థానం. అందువల్లే ఈ కేసుపై సీబీఐ విచారణకు ఆదేశించినట్లు హైకోర్టు స్పష్టం చేసింది.

# ఏపీ శాసనసభలో నాలా యాక్ట్ రద్దు బిల్లుకు ఏకగ్రీవ ఆమోదం



**అమరావతి, సెప్టెంబరు 26:** నాలా యాక్ట్ రద్దు బిల్లుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో (శుక్రవారం) చర్చించారు. నాలా యాక్ట్ రద్దు అవసరాన్ని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఏపీలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకే నాలా యాక్ట్ రద్దు చేయాలని సూచించారు. భూమి అభివృద్ధికి ఇప్పటికే వివిధ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థల సంబంధిత చట్టాలతో నియంత్రణ సాధ్యమని చెప్పుకొచ్చారు మంత్రి అనగాని నాలా యాక్ట్ కారణంగా ఎవరైనా వ్యవసాయేతర భూమికి అనుమతి తెచ్చుకోవడం పెద్ద సమస్యగా మారిందని వివరించారు. నాలా యాక్ట్ వల్ల భూ యజమానులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు. సంబంధిత అధికారులు ఇతర పనుల్లో నిమగ్నమై ఉండటంతో అనుమతులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతోందని వెల్లడించారు మంత్రి అనగాని సత్యప్రసాద్.నాలా యాక్ట్ వల్ల బిల్డింగ్స్, ఇండస్ట్రీస్ నిర్మాణంలో జాప్యం జరుగుతోందని తెలిపారు. మొత్తంగా ఏపీ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. నాలా యాక్ట్‌ను రద్దు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ( కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో కూడా ప్రకటించారని గుర్తుచేశారు. సీఎం ఆదేశాల మేరకు ఈ చట్టాన్ని రద్దు చేస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ క్లారిటీ ఇచ్చారు. అనంతరం నాలా యాక్ట్ రద్దు బిల్లుకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

# త్వరలో 1050 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు




**కడప:** ప్రయాణికుల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న బస్సులకు అదనంగా మరో 1050 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. కడప గ్యారేజీని ఆర్టీసీ ఎండీతో పాటు ఈడీఈ చెంగల్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యారేజీ, బస్టాండు స్థితిగతులను గురించి కడప ఆర్ఎం గోపాల్‌రెడ్డి, ఇతర అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప ఆర్టీసీ బస్టాండు ఆవరణాన్ని పూర్తిగా సిమెంటు రోడ్డుతో తీర్చిదిద్దేందుకు అనువుగా రూ.1.30 కోట్లుతో త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు.గతంలో వర్షాలు కురిస్తే ఆర్టీసీ బస్టాండు ఆవరణ మొత్తం మోకాటిలోతు నీటితో ఉండేదని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవన్నారు. స్త్రీశక్తి పథకం అమలు చేసినప్పటి నుంచి బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. అందుకనుగుణంగా అన్ని బస్టాండ్లలో ప్రయాణికుల కోసం కుర్చీలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం మరింత నాణ్యతతో ఉండేలా చూస్తామన్నారు. పొరుగు రాష్ట్రాలతో పోల్చుకుంటే మన రాష్ట్రంలో ఉచితంగా ప్రయాణిస్తున్న మహిళలు ఎంతో ఓర్పు, సహనంతో ఉన్న తీరు అభినందనీయమన్నారు.

# మండలిలో అచ్చెన్న, బొత్స మధ్య మాటల యుద్ధం



**అమరావతి, సెప్టెంబర్ 26:** ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై శాసన మండలిలో వాడీ వేడీ చర్చ జరిగింది. ఈ అంశంపై మంత్రి అచ్చెన్నాయుడు, విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం నడిచింది. ఆరు పథకాలు అమలు చేస్తే.. అది సూపర్ హిట్ అంటారని.. మూడు కార్యక్రమాలు చేసి అయిపోయిందంటే ఎలా... అన్నీ చేయాలి కదా అని విపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'మేమిచ్చిన హామీలన్నింటినీ అమలు చేశాం. సూపర్ సిక్స్.... సూపర్ హిట్ కాదు.. సూపర్ డూపర్ హిట్ అయింది. రెండు జెడ్పీటీసీ ఎన్నికలు జరిగితే ప్రజలు వైసీపీకి డిపాజిట్లు రాకుండా చేశారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారనేందుకు ఫలితాలు నిదర్శనం' అని మంత్రి చెప్పుకొచ్చారు.బొత్స: గతంలో కుప్పం మున్సిపాలిటీ కూడా మేము గెలిచాం.అచ్చెన్న: కుప్పం ఎన్నికల్లో నామినేషన్లు వేయించలేదు. నామినేషన్లు వేస్తే పేజీలు కూడా చించేసి ప్రజాస్వామ్యం లేకుండా చేశారు. ఇటీవల జడ్పీటీసీ ఎన్నికల్లో 11 మంది నామినేషన్లు వేయగా గెలిచాం. అన్ని పార్టీలు నామినేషన్లు వేయగా ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయి.బొత్స: డీఎస్సీలో కూటమి ప్రభుత్వం కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. వైసీపీ హయాంలో ఇదే సమయానికి 1.50 లక్షల ఉద్యోగాలిచ్చాం.అచ్చెన్న: వైసీపీ హయాంలో వైసీపీ కార్యకర్తలకు వాలంటీర్ల ఉద్యోగాలిచ్చారు. అధికారంలో ఉండగానే కార్యకర్తల ఉద్యోగాలనూ తీసేశారు అంటూ ఫైర్ అయ్యారు.ఎమ్మెల్సీ ప్రశ్న.. మంత్రి ధీటైనా సమాధానం..సూపర్ సిక్స్ హామీల అమలు చర్చలో వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 16 రకాల బస్సులుండగా కేవలం 5 కేటగిరీ బస్సుల్లోనే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశారని తెలిపారు. తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం 2 సిలిండర్లను ఎగ్గొట్టిందంటూ వ్యాఖ్యానించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల అమలు కోసం నిధులు విడుదల చేయడం లేదని వైసీపీ ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు వరుదు కళ్యాణి.వైసీపీ ఎమ్మెల్సీ కళ్యాణి ఆరోపణలను ధీటుగా తిప్పికొట్టారు మంత్రి అచ్చెన్నాయుడు. వైసీపీ హయాంలో 5 ఏళ్లు పాటు ఆర్థిక విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం తొమ్మిదిన్నర లక్షల కోట్లతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అప్పులు చేశాం కాబట్టి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చలేరని వైసీపీ సభ్యులు ఆశించారని.. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నా అధిగమించి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చుతోందని స్పష్టం చేశారు. చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రంలో పుట్టడం సీఎం కావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. వైసీపీ ప్రభుత్వం మూసేసిన అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలి తీర్చుతున్నారని తెలిపారు.సూపర్ సిక్స్ హామీలన్నింటినీ ఏడాదిలోనే అమలు చేసి ప్రజలకు మేలు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు 20 వేలు సాయం చేస్తామన్నామని.. రాష్ట్రం 14 వేలు కేంద్రం 6 వేలు చొప్పున రైతులకు ఇస్తామని చెప్పి అమలు చేస్తున్నామని చెప్పారు. 3 లక్షల మంది కౌలు రైతులకూ అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకూ అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ఎస్కేయూలో అక్రమాలు చర్యలు తప్పవన్న మంత్రి లోకేష్



**అమరావతి, సెప్టెంబర్ 26:** ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి.అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నిధుల దుర్వినియోగంపై ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు ప్రశ్నించారు. 2019-24 మధ్య యూనివర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారని మండిపడ్డారు. ఎవరైనా ప్రశ్నిస్తే ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ బెదిరించేవారని తెలిపారు. రోస్టర్ విధానం పాటించకుండా 25 పోస్టులు భర్తీ చేశారని తెలియజేశారు. గతంలో కుసుమ కుమారి హయాంలో అక్రమ నియామకాలు చేశారని ఆరోపించారు. రిజర్వేషన్లు పాటించని కారణంగా ఎస్సీ ఎస్టీలకు అన్యాయం జరిగిందనన్నారుకూటమి ప్రభుత్వంలో సమర్థులకు వీసీ బాధ్యతలు అప్పగించారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు కోరారు. ఎస్కేయూలో నియామకాల విషయంలో కనీస నిబంధనలు పాటించలేదని ఎమ్మెల్యే పల్లె సింధూర తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పడిపోయిన ప్రమాణాలు పెంచటం కోసం ఏమైనా చర్యలు తీసుకున్నారా ఎమ్మెల్యే ప్రశ్నించారు.మంత్రి నారా లోకేష్ సమాధానంఎస్కేయూలో అక్రమాలపై ఫిర్యాదులు వచ్చాయని.. దీనిపై విచారణ కమిటీ వేశామని... నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్కేయూలో నిన్న ఓ విద్యార్థి ఫిట్స్ వచ్చి చనిపోయారని.. కానీ దాన్ని రాజకీయం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో తరగతులకు ఆటంకం కలిగించటం సరికాదన్నారు. అందరం కలిసికట్టుగా ఉన్నత విద్యను బాగు చేసుకోవాలనదే తమ ఆకాం క్ష అని స్పష్టం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీని ప్రపంచంలో టాప్ 100లో తీర్చి దిద్దాలనేది సీఎం లక్ష్యమని వెల్లడించారు. డిగ్రీ కళాశాలలో సంప్రదాయ కోర్సులకు ఆదరణ తగ్గిందన్నారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులు ప్రభుత్వ కాలేజీల్లో ప్రారంభిస్తామని తెలిపారు. కాలేజీల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని.. న్యాయపరమైన ఇబ్బందులు అధిగమించి తదుపరి చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# ఛైర్మన్‌కు అవమానం అంటూ వైసీపీ సభ్యుల ఆందోళన



**అమరావతి, సెప్టెంబర్ 26:** వైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో శాసనమండలిలో గందరగోళ పరిస్థితి నెలకొంది. మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును అవమానపరుస్తున్నారంటూ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. వి వాంట్ జస్టిస్ అంటూ పోడియం ముందుకు వెళ్లి నిరసన తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు క్షమాపణలు చెప్పాలని నినాదాలు చేశారు వైసీపీ సభ్యులు. ఈ సందర్భంగా విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... మండలి ఛైర్మన్‌ను తరచూ అగౌరవ పరుస్తున్నారని.. అసెంబ్లీ ప్రాంగణంలో క్యాంటీన్ భవనం ప్రారంభోత్సవంలో మండలి ఛైర్మన్ పేరు పెట్టలేదని మండిపడ్డారు.ప్రారంభోత్సవానికి రావాలని మండలి ఛైర్మన్‌ను కనీసం పిలువలేదన్నారు. ఇక్కడ వ్యవస్థ ముఖ్యమని.. వ్యక్తులు ముఖ్యం కాదని పేర్కొన్నారు. తిరుపతిలో జరిగిన మహిళా సదస్సుకు కూడా మండలి ఛైర్మన్‌కు ఆహ్వానం లేదన్నారు. సభా నాయకుడైన సీఎం సభకు వచ్చి జరిగిన పరిణామాలపై సమాధానం చెప్పాలని బొత్స డిమాండ్ చేశారు.చర్చపై మండలి ఛైర్మన్..అయితే ఈ చర్చపై మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అభ్యంతరం తెలిపారు. తాను ఛైర్మన్ సీట్లో ఉండగా.. తనపై చర్చ జరపడం ఇష్టం లేదన్నారు. ఛైర్మన్ స్థానంలో ప్యానల్ స్పీకర్‌ను కూర్చోబెడతానని.. అప్పుడు మాట్లాడాలని ఆయన అన్నారు.కారణాలు తెలుసుకుంటాం: మంత్రి అచ్చెన్నవైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో ఈ అంశంపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. చట్ట సభలపై తమకు అపార గౌరవం ఉందన్నారు. మండలి ఛైర్మన్‌ను అవమానించారనడం సరైంది కాదన్నారు. ఆహ్వాన పత్రికలో మండలి ఛైర్మన్ పేరు లేకపోవడానికి కారణాలు తెలుసుకుంటామని చెప్పారు. సభలో జరిగే అంశాలకు సీఎం చంద్రబాబుకు సంబంధం లేదని స్పష్టం చేశారు మంత్రి అచ్చెన్నాయుడు. అయితే సభలో వైసీపీ ఎమ్మెల్సీలు తమ ఆందోళనను కొనసాగించడంతో ఛైర్మన్ సభను కాసేపు వాయిదా వేశారు.

# జీఎస్టీలో విప్లవాత్మక మార్పు ప్రజలకు ఎంతో మేలు




**అమరావతి, సెప్టెంబర్ 26:** ఏపీ జీఎస్టీ సవరణ బిల్లు 2025ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభ ముందుకు తీసుకువచ్చారు. చర్చ అనంతరం ఈ బిల్లుకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావులు సభలో మాట్లాడుతూ. ఈ బిల్లుపై సీఎం చాలా సుదీర్ఘంగా వివరించారని. జీఎస్టీ మీద దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. ప్రజలకు పన్నుల రూపంలో వసూలు చేసేటప్పుడు గతంలో 4 టాక్స్ స్లాబ్‌లు ఉండేవని.. దీని వల్ల కన్ఫ్యూజన్ ఉండేదని తెలిపారు. దీంతో దేశ వ్యాప్తంగా జీఎస్టీపై పెనుమార్పులు తీసుకురావాలని సూచించినట్లు చెప్పారు.కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ 6 నుంచి 8 నెలలు కసరత్తు చేసి వేల సంఖ్యలో ఉన్న వస్తువులను రెండు స్లాబ్‌లకు తీసుకురావడం జరిగిందని.. దీని వెనుక కేంద్రం ఎంతో కసరత్తు చేసిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఒక మాట అంటే దాని వెనుక యాక్టివిటీ అంతా పూర్తి అయిపోయి ఉంటుందన్నారు. ఒక సర్జికల్ స్ట్రయిక్‌తో అంతర్జాతీయంగా ఉలిక్కి పడేలా చేశారని మంత్రి అన్నారు. జీఎస్టీలో ఈ విప్లవాత్మక మార్పు ప్రపంచంలో ఎక్కడా జరగలేదని పేర్కొన్నారు. ఈ మార్పు వల్ల రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్లకు పైగ ప్రజలకు మేలు కలగనుందని తెలిపారు.ఈనెల 22 నుంచి యాక్టివిటీ స్టార్ట్ చేశామని... పండుగ తరువాత ప్రతి ఇంటికి జీఎస్టీ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమాల కోసం సంబంధిత మంత్రి గా తాను, హెచ్ఆర్డీ మంత్రి లోకేష్ ఉన్నార న్నారు. వేల కొద్ది మీటింగ్‌లు నిర్వహించడానికి అనేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ మార్పు వల్ల వ్యాపారం సరళీకృతం అవుతుందని.దాని కోసం ఈ మార్పును తీసుకువచ్చామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. అనంతరం ఏపీ జీఎస్టీ సవరణ బిల్లు 2025కు సభ ఏకగ్రీవ ఆమోదం తెలిపింది

# బాలకృష్ణ పెద్ద సైకో వైఎస్ఆర్ లేకపోతే ఆయనకు జీవితఖైదు పడేది.




**మచిలీపట్నం:** అసెంబ్లీ సాక్షిగా మెగాస్టార్ చిరంజీవిపై హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని మండిపడ్డారు. నందమూరి బాలకృష్ణ పెద్ద సైకో అంటూ విమర్శించారు. ఎన్టీఆర్, బసవ తారకమ్మ కడుపున పుట్టి అసెంబ్లీలో నీచపు మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మచిలీపట్నంలో పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ.. బాలకృష్ణ ఏం మాట్లాడుతున్నారో. ఎందుకు మాట్లాడుతున్నారో అర్థమవుతుందా అని ప్రశ్నించారు. బాలకృష్ణలాంటి వారి కోం అసెంబ్లీలో బ్రీత్ అనలైజర్ పెట్టాలని అభిప్రాయపడ్డారు. తప్పతాగి, కళ్లు నెత్తికెక్కి బాలకృష్ణ మాట్లాడుతున్నాడని మండిప డ్డారు. మందు వేస్తే బాలకృష్ణ ఏం మాట్లాడతారో తెలియదని విమర్శించారు. చిరంజీవిని కామినేని శ్రీనివాస్ ప్రశంసిస్తుంటే బాలకృష్ణ ఉండబట్టలేకపోయాడని ఆరోపించారు. సైకో బుద్ధులు, సైకో ఆలోచనలు బాలకృష్ణవే అని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ సాయం చేయకపోతే బాలకృష్ణకు జీవితఖైదు పడేదని అన్నారు.బాలయ్య అఖండ సినిమాకు సాయం చేయాలని ఆనాడు సీఎం హోదాలో వైఎస్ జగన్ చెప్పారని పేర్ని నాని తెలిపారు. అఖండ సినిమా విడుదల సందర్భంగా రాష్ట్రంలో టికెట్ ధరలు పెంచుకోవడానికి అప్పటి నూజివీడు ఎమ్మెల్యే మేక వెంకట ప్రతాప్ అప్పారావు, నిర్మాత మిర్యాల రవీంద్రారెడ్డి ద్వారా బాలకృష్ణ తనకు ఫోన్ చేశారని.. అప్పటి సీఎం వైఎస్ జగన్‌ను కలుస్తానని, సమయం ఇప్పించాలని కోరారని చెప్పారు. ఈ విషయాన్ని వైఎస్ జగన్‌కు చెబితే.. బాలకృష్ణ నన్ను కలిస్తే ఆయనకే రాజకీయంగా ఇబ్బంది అవుతుందని అన్నారని తెలిపారు. బాలకృష్ణ ఏది అడిగితే అది చేయాలని నన్ను జగన్ ఆదేశించారని పేర్కొన్నారు. అదీ వైఎస్ జగన్ సంస్కారమని.. తాజాగా బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఆయన సంస్కారహీనానికి నిదర్శనమని స్పష్టంచేశారు. సొంత అన్నలా చిరంజీవిని వైఎస్ జగన్ చూసుకున్నారని పేర్కొన్నారు. ఆనాడే చిరంజీవి లేఖ రాసి ఉంటే పవన్ కల్యాణ్ నోరు కూడా మూతపడేదని అన్నారు.అసలేం జరిగిందంటే.గురువారం నాడు అసెంబ్లీలో కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వంలో సినిమా నటులకు అవమానం జరిగిందని ఆరోపించారు. అప్పట్లో సినిమా నటుల్ని జగన్ తన ఇంటికి పిలిచి, తీరా వచ్చాక కలవనన్నారని, చిరంజీవి గట్టిగా అడిగితే అప్పుడొచ్చి కలిశారని కామినేని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలను బాలకృష్ణ ఖండించారు. సినిమా నటులకు అవమానం జరిగిన మాట వాస్తవమే అని.. కానీ చిరంజీవి గట్టిగా అడిగితే జగన్ వచ్చి కలిశారన్నది అబద్ధమని చెప్పారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట తూలారు.. ఎవడు గట్టిగా అడిగాడు అంటూ చిరంజీవిని ఉద్దేశించి పరుష పదజాలం వాడారు. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# బ్లాక్ బోర్డు గుర్తుపై తేజ్‌ప్రతాప్ జనశక్తి జనతాదళ్ పోటీ



**పాట్నా:** బిహార్ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి, లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్లాన్‌ను ప్రకటించారు. తన రాజకీయ పార్టీకి జన్‌శక్తి జనతా దళ్ అని పేరు పెట్టగా, ఎన్నికల గుర్తుగా బ్లాక్ బోర్డు ఉండనుంది. పార్టీ పోస్టర్‌ను తన అధికారిక "ఎక్స్' ఖాతాలో ఆయన షేర్ చేసారు.బిహార్ సర్వతోముఖాభివృద్ధికి అంతికతమవుతూ, అందుకు సిద్ధంగా ఉన్నట్టు తేజ్‌ప్రతాప్ తెలిపారు. బిహార్‌లో మార్పును తీసుకువచ్చేందుకు కొత్త సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం తమ లక్ష్యమని తెలిపారు.'జన్‌శక్తి జనతా దళ్' పోస్టర్‌లో ఐదుగురు ప్రముఖ నేతలు చేటుచేసుకున్నారు. మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్, రామ్ మనోహర్ లోహియా, జయప్రకాష్ నారాయణ్, కర్పూరి ఠాకూర్‌లు ఇందులో ఉన్నారు. అయితే తేజ్‌ప్రతాప్ తండ్రి లాలూ ప్రసాద్ ఫోటో ఈ పోస్టర్‌లో చోటుచేసుకులేదు. సామాజిక న్యాయం, సామాజిక హక్కులు, పూర్తి మార్పు పార్టీ సందేశంగా తెలిపింది. ప్రజాశక్తి, ప్రజాపాలన, బిహార్ అభివృద్ధికి పాటుపడతామని తెలిపింది. జన్‌శక్తి జనతా దళ్‌లో చేరాలనుకునే వారి కోసం మొబైల్ నెంబర్‌ను పోస్టర్‌లో ఇచ్చింది.పోటీ ఎక్కడి నుంచి?రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహువా నియోజకవర్గం నుంచి తాను పోటీ చేయనున్నట్టు తేజ్ ప్రతాప్ తెలిపారు. 2015లో ఇక్కడ్నించే ఆయన పోటీ చేసి గెలుపొందారు. ఇది తన కర్మభూమి (ల్యాండ్ ఆఫ్ వర్క్) అని, మహువా నుంచి ఇంకెవరు పోటీ చేసినా ప్రజలు ఓడిస్తారని అన్నారు. గత ఏడాది తేజ్‌ప్రతాప్ యాదవ్‌ను పార్టీ నుంచి, కుటుంబం నుంచి లాలూప్రసాద్ యాదవ్ బహిష్కరించారు. గత 12 ఏళ్లుగా ఒక అమ్మాయితో రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు తేజ్‌ప్రతాప్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టడంతో లాలూ ఫ్యామిలీ చిచ్చుపెట్టింది.

# తమిళనాడు బీజేపీకి నూతన ఎన్నికల ఇన్‌చార్జ్‌ల నియామకం.



**చెన్నై:** వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ(సమాయత్తమవుతోం ది. ఇందులో భాగంగా నూతన ఎన్నికల చార్జులను నియమించింది. ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండా, కేంద్ర సహాయమంత్రి మురళీధ ర్ మొహోల్‌లను ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నూతన ఇన్‌చార్జుల నేతృత్వంలో అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు.శాసనసభకు వచ్చే ఏడాది జరుగనున్న ఎన్నికల కోసం అన్ని పార్టీలు ఇప్పటికే ముమ్మర సన్నాహాలు చేపట్టాయి. అన్నాడీఎంకే()తో పొత్తు పెట్టుకున్న బీజేపీకూడా కింది స్థాయి నుంచి ప్రచారం మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలో, పార్టీ నూతన ఎన్నికల చార్జ్‌లు నియమితులయ్యారు.

# సిక్కుల మనుగడపై వ్యాఖ్యలు రాహుల్‌గాంధీకి హైకోర్టులో చుక్కెదురు



**అలహాబాద్:** ఇండియాలో సిక్కుల మతస్వేచ్ఛపై గత ఏడాది అమెరికా లో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కి అలహాబాద్ హైకోర్టులో చుక్కెదురైంది. ఇదే అంశంపై వారణాసిలోని ఎంపీ/ఎమ్మెల్యే ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ రాహుల్ వేసిన రివిజన్ పిటిషన్‌ను హైకోర్టు శు క్రవారంనాడు తోసిపుచ్చింది. దీంతో ప్రత్యేక కోర్టు విచారణను రాహుల్ ఎదుర్కోవలసి ఉంటుంది.రాహుల్ గాంధీ 2024లో అమెరికాలో పర్యటించినప్పుడు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసు ఇది. భారతదేశంలో సిక్కులు స్వేచ్ఛగా తమ విశ్వాసాలను పాటించలేకున్నారని రాహుల్ చేసిన వ్యాఖ్యలు సంచలనమయ్యా యి. వాషింగ్టన్ డీసీ శివార్లలోని హండన్‌లో జరిగిన ఒక కార్యక్ర మంలో భారతీయ అమెరికన్లను ఉద్దేశించి మాట్లాడారు. 'సిక్కులు తలపాగాలు ధరించవచ్చా, కడియాలు ధరించవచ్చా, వారు గురుద్వారాకు వెళ్లగలుగుతున్నారా అనే వాటిపైనే భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయి' అని రాహుల్ వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుపట్టింది. రాహుల్‌పై ఎఫ్ఐఆర్‌కు ఆదేశించాలని కోరుతూ వారణాసికి చెందిన నాగేశ్వ ర్ మిశ్రా అనే వ్యక్తి కోర్టుకు వెళ్లారు. ఈ ప్రసంగం అమెరికాలో చేసినందున ఇది తమ పరిధిలోకి రాదని పేర్కొంటూ ఈ పిటిషన్‌ను 2024 నవంబర్‌లో అడిషనల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ తోసిపుచ్చారు. అయితే కోర్ట్ ఆఫ్ స్పెషల్ జడ్జి (ఎంపీ/ఎమ్మెల్యే) ఈ ఏడాది జూలై 21న మిశ్రా రివిజన్ పిటిషన్‌ను స్వీకరించి, విచారణకు ఏసీజేఎంను ఆదేశించింది. ఆగస్టులో ఇచ్చిన ఉత్తర్వుపై రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించా రు. ప్రత్యేక కోర్టు చర్య తప్పని, చట్టవిరుద్ధమని, కోర్టు పరిధిలోకి రాదని రాహుల్ తన రివిజన్ పిటిషన్‌లో పేర్కొన్నారు..

# నిన్ను ముఖ్యమంత్రిని చేయమంటవా మరి



**మహారాష్ట్ర :**డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మరోసారి నోరుజారారు. ఇటీవల ఓ మహిళా ఐపీఎస్ అధికారితో బెదిరింపు ధోరణిలో మాట్లాడటం, గోవా మాజీ సీఎం అయిన దివంగత మనోహర్ పారికర్ ప్రస్తావన రాగా ఆయన ఎవరంటూ ప్రశ్నించడం.. పవార్ నోటిదురుసును బయటపెట్టాయి. ఈ నేపథ్యంలో తాజాగా వరద బాధితులను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయి.ఈ మధ్య భారీ వర్షాలు కురుస్తుండటంతో మహారాష్ట్రలోని అనేక ప్రాంతాలు వరదల్లో చిక్కుకున్నాయి. ఈ క్రమంలో వరద బాధితులను పరామర్శించేందుకు డిప్యూటీ సీఎం అజిత్ పవార్.. ధారాశివ్ జిల్లాలోని ఓ గ్రామానికి వెళ్లారు. వారిని పరామర్శిస్తున్న సమయంలో 'వరద బాధిత రైతులకు రుణమాఫీ చేస్తారా..?' అని ఓ రైతు ప్రశ్నించాడు. దాంతో డిప్యూటీ సీఎం పవార్‌లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. 'నిన్ను సీఎంను చేయమంటావా మరి..?' అంటూ ఆ రైతుపై అసహనం వ్యక్తంచేశారు.'రైతులకు రుణమాఫీ చేయాలా.. వద్దా..? అనే విషయం మాకు తెలియదా..? నేనేమైనా ఇక్కడ గోటీలు ఆడటానికి ఉన్నానా..' అని మండిపడ్డారు. ఉదయం నిద్రలేచినప్పటి నుంచి తాను ప్రజల కోసం పని చేస్తున్నానని, అలాంటిది తననే ప్రశ్నిస్తారా..? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికే 'లడ్కీ బహిన్ యోజన' కింద రూ.45 వేల కోట్లు ఇస్తున్నామని, రైతులకు విద్యుత్ ఛార్జీలను మాఫీ చేశామని, వరద ప్రభావిత ప్రాంతాలకు రూ.2,215 కోట్ల సాయం ప్రకటించామని కఠిన స్వరంతో చెప్పారు.అనంతరం పవార్.. ఇంకా తాను పరిశీలించాల్సిన ప్రాంతాలు చాలా ఉన్నాయంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. దాంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

# అరుణాచల్ ప్రదేశ్‌లో మోదీకి వెల్కమ్ చెప్పిన ఐఏఎస్ ఆఫీసర్



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం అరుణాచల్ ప్రదేశ్‌ను విజిట్ చేసిన విషయం తెలిసిందే. ఈశాన్య రాష్ట్రంలోని పాపుమ్ పరే జిల్లాలో ఆయన పర్యటించారు. అక్కడ మహిళా సివిల్ సర్వీస్ ఆఫీసర్ విశాఖా యాదవ్‌ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ఆ మహిళా ఆఫీసర్ మోదీకి గ్రీటింగ్స్ చెబుతున్న ఫోటోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. : మహిళా సివిల్ సర్వీస్ ఆఫీసర్ విశాఖా యాదవ్ సోమవారం అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ఆ మహిళా ఆఫీసర్ మోదీకి గ్రీటింగ్స్ చెబుతున్న ఫోటోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. అందరూ ఆమె గురించి ఆరా తీస్తున్నారు.దీంతో ఆ ఆఫీసర్ ఎవరన్న దాని గురించి ఆరా తీస్తున్నారు.విశాఖా యాదవ్ ఐఏఎస్ ఆఫీసర్. అరుణాచల్‌లోని పాపుమ్ పరే జిల్లాలో డిప్యూటీ కమీషనర్‌గా ఆమె పోస్టింగ్‌లో చేరారు. ప్రధాని మోదీకి గ్రీటింగ్స్ చెబుతున్న ఫోటోలను ఆమె తన సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నది. మోదీకి వెల్కమ్ చెప్పడం గర్వంగా ఫీలవుతున్నట్లు ఆమె తన పోస్టులో వెల్లడించింది.సివిల్ సర్వీస్‌లోకి రాకముందే విశాఖా యాదవ్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేశారు. లక్షల్లో జీతం ఆర్జించారు. కానీ యూపీఎస్సీ పరీక్ష రాయాలన్న సంకల్పంతో ఆమె ఆ ఉద్యోగాన్ని వదిలేసింది. కోచింగ్ తీసుకోకుండానే సివిల్ సర్వీస్ పరీక్షలో ఆమె ఆల్ ఇండియా ఆరవ ర్యాంక్ సాధించింది.ఢిల్లీలో పుట్టిన యాదవ్.. ఐఏఎస్ ఆఫీసర్ కావడానికి ముందు ఇంజినీరింగ్ చదివింది. ఢిల్లీ టెక్నోలాజికల్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసింది. బెంగుళూరులోని సిస్కోలో ఉద్యోగం చేసింది. అయితే ఐఏఎస్ కావాలన్న డ్రీమ్‌తో ఆ ఉద్యోగాన్ని వదిలేసింది. తొలి రెండు ప్రయత్నాల్లో యాదవ్ విఫలమైంది. కానీ మూడవ ప్రయత్నంలో యూపీఎస్సీ పరీక్ష క్లియర్ అయ్యింది.యూపీఎస్సీ పరీక్షలో విశాఖా యాదవ్ 2025 మార్కులకు గాను 1046 స్కోర్ చేసింది. దేశంలో ఆరవ ర్యాంక్ సాధించింది. 1994లో ఆమె జన్మించింది. ఆమె తండ్రి రాజ్‌కుమార్‌యాదవ్ ఓ సబ్ ఇన్‌స్పెక్టర్. తల్లి గృహిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నది.

# దేశవ్యాప్త సర్ పై పార్టీలతో ఈసీ భేటీ




**న్యూఢిల్లీ:** బిహార్ తరహాలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో త్వరలోనే ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) నిర్వహించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) నిర్ణయించింది. బిహార్లో రాజకీయ పార్టీలను సంప్రదించకుండా.. ఈ ప్రక్రియను చేపట్టి విపక్షాల ఆగ్రహానికి గురైన ఈసీ.. ఇప్పుడు దేశవ్యాప్త ప్రక్రియ మొదలుపెట్టే ముందే పార్టీలతో సంప్రదింపులు జరపాలని భావిస్తోంది. రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల ప్రధానాధికారు(సీఈవో)లు వాటితో సమావేశాలు జరపాలని నిర్దేశించింది. వాస్తవానికి దేశమంతటా ఎన్నికల జాబితాలను సవరించాలని జూన్ 24నే ఆదేశాలు జారీచేసింది. పార్టీలను సంప్రదించకుండా మర్నాటి నుంచే రిజిస్టరైన ఓటర్లంతా కొత్త ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిచేసి.. సంబంధిత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని ఆదేశించి.. ఆ ఫారాల పంపిణీ ప్రారంభించింది. బిహార్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో హడావుడిగా అక్కడ ఎస్ఐఆర్ చేపట్టింది. సెప్టెంబరు 30న ఈ రాష్ట్ర ఓటర్ల తుది జాబితాను ప్రచురించి ఈ ప్రక్రియను ముగించాలని నిర్ణయించింది. ఈ లోపల కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ ఆ రాష్ట్రంలో ఓటరు అధికార యాత్ర' నిర్వహించారు. బీజేపీతో ఈసీ కుమ్మక్కై ప్రతిపక్షాల ఓట్లను తొలగించాలని చూస్తోందని.. ఓట్ల చోరీ ద్వారా అధికారంలోకి రావాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. దేశవ్యాప్త ఎస్ఐఆర్‌ను ఎప్పుడు ప్రారంభించాలో ఈసీ ఇంకా నిర్ణయించనప్పటికీ.. అందుకు సీఈవోలు ఎంతవరకు సన్నద్ధంగా ఉన్నారో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఈనెల 10న వారితో ఢిల్లీలో సమావేశంకూడా నిర్వహించింది. బిహార్లో ఈ ప్రక్రియ నిర్వహించేటప్పుడు ఎ దురైన ఇబ్బందులు.. సజావుగా ముగించేందుకు తాము అమలు చేసిన వ్యూహాలు, విధానాలపై ఆ రాష్ట్ర సీఈవో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ రాష్ట్రంలో భారీసంఖ్యలో నేపాల్, బంగ్లాదేశ్ చొరబాటుదారులకు ఓటుహక్కు పొందారన్న ఆరోపణల నేపథ్యంలోనే ఈసీ అక్కడ ఎస్ఐఆర్ చేపట్టింది. అయితే ఓటర్ల పౌరసత్వ చట్టబద్ధతను ప్రశ్నించడానికి కమిషన్‌కు ఎలాంటి అధికారమూ లేదని కాంగ్రెస్, ఆర్జేడీ సహా పలు ప్రతిపక్షాలు వాదించాయి. అసలు ఎస్ఐఆర్ చేపట్టే అధికారమే దానికి లేదంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. అయితే ఓటర్ల పౌరసత్వాన్ని నిర్ధారించే అధికారాన్ని 326వ అధికరణ తమకు దఖలుపరచిందని ఈసీ స్పష్టంచేసింది. భారతీయ పౌరులకు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకునే హక్కుందని ఈ అధికరణ చెబుతోందని పేర్కొంది.

# అసెంబ్లీ ఎన్నికల్లో పది స్థానాల్లో ఎంఎన్‌ఎం పోటీ

**- పార్టీ సమావేశంలో నేతల సూచన**



**చెన్నై:** డీఎంకే కూటమిలోని 'మక్కల్ నీదిమయ్యం' (ఎంఎన్‌ఎం) ఈ సారి ఆచితూచి అడుగులేయాలని నిర్ణయించుకుంది. 'ఇండియా' కూటమిలో వున్న ఆ పార్టీ.. ఇప్పటికే తమకు మెరుగైన అవకాశాలున్న నియోజకవర్గాలను గుర్తించడంతో పాటు ఆ స్థానాలను డీఎంకే తమకు కేటాయించేలా ఒత్తిడి పెంచాలని భావిస్తోంది. ప్రస్తుతం అన్ని పార్టీలూ అసెంబ్లీ ఎన్నికల వైపే దృష్టిసారిస్తున్నాయి. ఆ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహరచనలు రూపొందించుకుంటున్నాయి. ఆ కోవలోనే ప్రముఖ సినీ నటుడు కమల్‌హాసన్ నేతృత్వంలోని ఎంఎన్‌ఎం గత నాలుగు రోజులుగా పార్టీ నాయకుల సమావేశాలు జరిపి అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపింది.2018లో పార్టీని ప్రారంభించిన కమల్ మరుసటి సంవత్సరమే జరిగిన లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగారు. పార్టీకంటూ ప్రత్యేక ఓటు బ్యాంక్ సంపాదించుకున్నారు. 2021లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేసింది. పలువురు అభ్యర్థులు ప్రత్యర్థులకు గట్టిపోటీ ఇచ్చి అత్యధికంగా ఓట్లు సంపాదించుకున్నారు. కోవైలో పోటీ చేసిన కమల్.. స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. ఆ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు 39 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 9 శాతం ఓట్లు, ఎనిమిది నియోజకవర్గాలలో 10 శాతం ఓట్లు పొందారు. అదే విధంగా 71 నియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులు 5 వేలకు పైగా ఓట్లు సాధించారు.ఆ తరువాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే కూటమికి మద్దతు పలికారు. అయితే ముందస్తు ఒడంబడిక మేరకు డీఎంకే పార్టీ కమల్ రాజ్యసభ స్థానం ఇచ్చింది. ప్రస్తుతం జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ గురించి వారి అభిప్రాయాలను కమల్ తెలుసుకున్నారు. పార్టీ నిర్వాహకులందరూ అసెంబ్లీ ఎన్నికల్లో 10కి పైగా సీట్లలో పోటీ చేయాలని, ఆ దిశగా డీఎంకే కూటమి నుండి సీట్లు పొందాలని సూచించారు. చివరగా కమల్‌హాసన్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నాయకులు ఆశించినంత సీట్లు పొందటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# లద్దాఖ్ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ అరెస్ట్



**లద్దాఖ్ :** ఉద్యమకారుడు, వాతావరణ హక్కుల కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ అరెస్టయ్యారు. రాష్ట్రహోదా కల్పించాలనిడిమాండ్ చేస్తూ రెండు రోజుల క్రితం లద్దాఖ్‌లో ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ నిరసనలు హింసాత్మకం గా మారాయి. ఘర్షణల్లో నలుగురు మరణిం చగా,100 మందికిపైగా గాయపడ్డారు. లద్దాఖ్‌లో హింసను రెచ్చగొట్టినట్టు సోనమ్ వాంగ్‌చుక్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిరసనలు జరిగిన నెండు రోజుల తర్వాత వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలంటూ వాంగ్‌చుక్ నాయకత్వంలో నిరాహార దీక్ష చేస్తున్న 15 మందిలో ఇద్దరు వ్యక్తుల ఆరోగ్యం క్షీణించడంతో వారిని సెప్టెంబర్ 10న దవాఖానకు తరలించిన దరిమిలా ఎల్ఏబీ యువ జన విభాగం బంద్‌కి పిలుపు ఇచ్చింది. మంగళవారం తన 15 రోజుల దీక్షను విరమించిన వాంగ్‌చుక్ హింసకు పాల్పడవద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అయితే ఆందోళనకారులు రాళ్ళు రువ్వడంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పాల్సి వచ్చింది. ఆ తర్వాత లెహ్‌లో బీజేపీ కార్యాలయానికి నిప్పు పెట్టిన ఆందోళనకారులు దాని ఎదుట నిలిపి ఉన్న భద్రతా సిబ్బంది వాహనాన్ని దగ్ధం చేశారు. ఈ అల్లర్లకు వాంగ్‌చుక్‌కే కారణమని ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రభుత్వేతర సంస్థలు విదేశీ నిధులను స్వీకరించేందుకు అవకాశం కల్పించే చట్టాన్ని ఈ సంస్థ పదేపదే ఉల్లంఘించినట్లు తెలిపింది.వాంగ్‌చుక్‌పై సీబీఐ దర్యాప్తువాంగ్‌చుక్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దర్యాప్తు ప్రారంభమైంది. ఆయన ఏర్పాటు చేసిన హిమాలయన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్స్ లద్దాక్ (హెచ్ఐఏఎల్)కు వస్తున్న నిధులపై దర్యాప్తు రెండు నెలల క్రితం ప్రారంభమైందని సీబీఐ అధికారులు చెప్పారు. ఆయన ఈ ఏడాది ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లో పర్యటించడంపై కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలని, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీని కోసం ఆయన ఇటీవల నిరాహార దీక్ష చేశారు.

# చైనా కన్నెర్ర చేస్తే అమెరికాలో టాయిలెట్ పేపర్ కూడా ఉండదు



**చైనా:** భౌగోళిక రాజకీయ క్రీడలో దీటుగా తలపడేందుకు కావాల్సిన సాధనా సంపత్తి భారత్ వద్ద తక్కువగా ఉందని ఓ ఫైనాన్షియల్ ప్లానర్ తాజాగా కామెంట్ చేశారు. ప్రమాదకర స్థాయిలో భారత దేశ బలహీనతలు ఉన్నాయని అన్నారు. డి. మురళీధరన్ అనే ఫైనాన్సియల్ ప్లానర్ పెట్టిన ఈ పోస్టు ప్రస్తుతం నెట్టింట తెగ ట్రెండవుతోంది భారత్ ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల గురించి ఆయన నిర్మొహమాటంగా ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. 'చైనాపై ఆంక్షలను అమెరికా ఇప్పటికీ అమలు పరచలేదు. వాయిదా వేస్తూనే ఉంది. ఎవరో గతంలో అన్నట్టు చైనా ఉత్పత్తుల సరఫరా నిలిచిపోతే అమెరికాలో టాయిలెట్ పేపర్‌కు కూడా కొరత ఏర్పడుతుంది. అమెరికా చైనాపై బాగా ఆధారపడి ఉంది. అమెరికాతో వాణిజ్య బంధం తెగిపోయినా చైనా లెక్క చేయదు. చైనా స్వావలంబన సాధించింది. అమెరికా తమకు పూర్తి వ్యతిరేకంగా మారినా చైనా మనగలుగుతుంది 'విదేశాల్లో రష్యా ఆస్తులపై ఆంక్షలు కొనసాగు తున్నా, వాణిజ్యంపై నిషేధం ఉన్నా దేశం నిలదొక్కుకోవడమే కాకుండా ఎదుగుతోంది. మనం చైనాను నమ్మలేము. చైనా ఉత్పత్తులు నిలిచిపోతే భారత్ కూడా స్తంభించే ప్రమాదం ఉంది. మేడ్ ఇన్ ఇండియా వస్తువుల్లో కూడా చైనా విడిభాగాలు ఉంటున్నాయన్నది వాస్తవం. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపి వేసినా ఆయుద్ధ సంపత్తి కోసం ఆధారపడక తప్పదు. ఆపరేషన్ సింధూర్‌లో కీలక పాత్ర పోషించిన ఎస్ 400 వ్యవస్థ కూడా రష్యా నుంచి దిగుమతి చేసుకున్నదే. మనకు నమ్మకమైన భాగస్వామి రష్యా మాత్రమే"భౌగోళికంగా మనం క్లిష్టమైన స్థితిని ఎదుర్కుంటున్నాము. తయారీ రంగంలో స్వావలంబన సాధించ డంలో విఫలమయ్యాము. ప్రపంచంలో ప్రతి దేశంతో కయ్యం వచ్చినా చైనా, రష్యాలు తట్టుకుని నిలబడ గలవు. ఈ ఆటలో మనకు పెద్దగా మార్గాలు లేవు. ఇతర దేశాలపై చాలా ఆధారపడ్డాము. మనం మరింత శక్తిమం తంగా మారాలి' అని పోస్టు పెట్టారు. ఇది ప్రస్తుతం నెట్టింట తెగ ట్రెండవుతుండగా జనాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# రాజకీయ విలువలు లేని నేతలు !







రాజకీయమంటే పదవులు కావాలి. పదవి, హోదా ఉంటేనే ప్రజల గురించి మాట్లాడుతారు. ఎపిలో వైకాపానేత జగన్‌కు ఇది బాగా సరిపోతుంది. విపక్షనేత హోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని మొండికేశారు. చివరకు హైకోర్టు గడప తొక్కారు. ఐదేళ్లు సిఎంగా పనిచేసిన వ్యక్తికి నిబంధనలు తెలియకపోవడం, అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు. తనకు విపక్ష పదవి కావాలని దేబురిస్తున్నారు. బయట ఉండి విమర్శలు చేస్తున్నారు. నిజానికి రాజకీయాల్లో రోజురోజుకూ విలువలు పడిపోతున్నాయి. సిద్ధాంతాలు పక్కకు పోయాయి. ఎదుటి పార్టీని ఎలా దిబ్బతీయాలా అన్నదే ఇప్పుడు అన్నిపార్టీల ప్రథమ లక్ష్యంగా మారింది. అధికారంలో ఉంటే అక్రమాలకు పాల్పడడం, ఆస్తులు సంపాదించుకోవడం, ఓడితే ఎదుటి పార్టీని విమర్శించడం అలవాటు చేసుకున్నారు. బిఆర్‌ఎస్, వైకాపాలు ఇదే కోవలో ఉన్నాయి. తమ పాలనలో జరిగిన అవినీతి వ్యవహారాలపై మాత్రం మాట్లాడడంలేదు. ఇకపోతే కొందరు నేతలు అధికారం ఉన్న పార్టీలో ఉండడం అలవాటు చేసుకున్నారు. ఎక్కడ అధికారం ఉంటే అక్కడ చేరిపోతున్నారు. విపక్ష పార్టీలు కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అధికార పార్టీని విమర్శించడం, ఐదేళ్ల తరవాత అదృష్టం ఉంటే మళ్లీ మనదే అధికారం అన్న ధోరణిలో రాజకీయాలు నెరపుతున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి.. పరస్పర విమర్శలతో పబ్బం గడుపుకునే పరిస్థితిలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అదే పరిస్థితి ఉంది. అనేక విషయాల్లో జగన్ అధికార టిడిపిపై విమర్శలు చేస్తే సరిపోతుందని ఎదురుదాడికి దిగుతున్నారు. తన హయాంలో జరగిన పాపాలపై జగన్ ఏనాడూ విచారణ కోరుకోవడం లేదు. అందుకే రాజకీయాల్లో విలువలు లేవనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఇకపోతే తెలంగాణలో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి, భ్రష్టు పట్టించిన బిఆర్‌ఎస్, ఎపిలో ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దివాళా తీయించిన జగన్ ఇప్పుడు ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల నేతలు తమ తప్పులను, అప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇప్పుడున్న ప్రభుత్వాలపై విరుచుకు పడుతున్నారు. ప్రాంతీయ పార్టీలు, సిద్ధాంత భావజాలాన్ని కలిగి ఉండడం లేదు. తమ రాజకీయ అవసరాన్ని ప్రజల అవసరంగా చిత్రీకరించి కొందరు పార్టీలు మారుతున్నారు. దీనికి ఎవరూ మినహాయింపు కాదు. అందుకే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. సుప్రీం తీర్పు ఇచ్చి సూచనలు చేశాక, తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని పార్టీమారిన పదిమంది ఎమ్మెల్యేలు బుకాయిస్తున్నారు. ఎంతటి నేతలైనా అధికారపార్టీలో చేరడానికి వెరవడం లేదు. రాజకీయనిబద్ధత పక్కకుపెడుతున్నారు. అధికారపార్టీ అయితే తమ పబ్బం గడుపుకోవచ్చు. అందులో చేరడానికి సవాలక్ష కారణాలు చూపాల్సిన అసవరం లేదు. రాజకీయాల్లో విలువలు లేవని, వ్యక్తులకు పార్టీల పట్ల విశ్వాసం కన్నా పదవులపైనే మోహం ఉందనడానికి తాజా రాజకీయాలే ఉదాహరణ. ఇలా ఇప్పుడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇకపోతే మోడీ పనితీరు నచ్చిందని, దేశానికి ఆయనే ఆశాజ్యోతి అని బిజెపి పార్టీలో చేరేముందు కొందరు ప్రవచానాలు వల్లిస్తున్నారు. గతంలో తెలంగానలో పలువురు బిఆర్‌ఎస్‌లో చేరగా దానిని బిఆర్‌ఎస్ గర్వంగా చాటుకుంది. కానీ ఇప్పుడు తమ ఎమ్మెల్యేలు పార్టీని వీడేసరికి గగ్గోలు పెడుతోంది. ఇలా చేయడంలో కేవలం స్వార్థ రాజకీయాలు తప్ప మరోటి కాదు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ పదవులు అనుభవించి, పార్టీ అధినేత అడుగలకు మడుగులొత్తిన వారు అధికారం కోల్పోగానే అధికారంలో ఉన్న పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారు.అనేక పదవులు అనుభవించి, రాజకీయం గా ఎదుగుదలకు కారణం అయిన పార్టీని, దాని అధినేతలను తిట్టాల్సినన్ని తిట్లు తిట్టి మరీ పార్టీలు మారుతున్నారు. ఇదంతా రాజకీయంగా తమ అవసరం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. రాజకీయ ఉనికి కోసం అనేక కారణాలు చూపుతున్నారు. అధికారంలో ఉన్నవారు రాజకీయ ఎత్తులు వేస్తూ వీరిని అక్కున చేర్చుకుంటున్నారు. పార్టీ మారదల్చు కుంటే మారాలి. అంతేగానీ వీడుతున్న పార్టీపై విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని నేతలు గుర్తించాలి. రాజకీయ అవసరార్థం ఎప్పుడు ఏదైనా మాట్లాడే అలవాటు మన రాజకీయ నేతలకు ఉంది. చాలామంది ప్రాంతీయ పార్టీల నాయకులు, ముఖ్యమంత్రులు అవకాశం వస్తే ఢిల్లీ గద్దెను ఎక్కాలనే కుతూహలంతో ఉన్నవారు అనేకులు ఉన్నారు. ఏ పార్టీకి కూడా సిద్ధాంతం లేదన్నది తాజా పరిణామాలను బట్టి గమనిం చాలి. అధికారమే అన్ని పార్టీల సిద్ధాంతం. అధికారం ఉంటేనే నేతలు పార్టీని అంటిపెట్టుకుని ఉంటారు. లేకుంటే అధికారం ఉన్న పార్టీలోకి జంప్ అవుతారు. ఇందుకు ఎవరు కూడా మినహాయింపు కాదు. రాష్ట్రం ఏదైనా, పార్టీ ఏదైనా అధికారం ఉంటే అదే తమ పార్టీ అన్న ధోరణిలో నేతలు ఉన్నారు. ఇది రాజకీయ పార్టీల పతనానికి దారితీస్తోంది. ప్రజల సమస్యలపై పోరాడే అవకాశం లేకుండా చేస్తోంది. రాజకీయనేతలు నిబద్ధత కోల్పోతే ఎక్కువ కాలం నేతలుగా మనలేమని గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఓ పదిమంది విపక్ష బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వీరిపై చర్యలు తీసుకోవాలని బిఆర్‌ఎస్ కోర్టుల చుట్టూ తిరుగుతోంది. చివరకు సుప్రీంకోర్టు బాల్‌ను స్పీకర్ కోర్టులో వేసింది. పార్టీ వీడిని వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చి, విచారణ చేశారు. తామంతా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నామని అంటున్నారు. ఇక ఎపిలోనూ జగన్‌కు వీరవవిధేయులుగా ఉన్నవారు సైతం పార్టీని వీడుతు న్నారు. అధికారం పోవడంతో అధికార టిడిపి, జనసేనల్లో చేరుతున్నారు. వీరు కూడా సిద్ధాంతాలు, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రధానంగా తెరమీదకు తీసుకుని వస్తున్నారు. నిజానికి ఫిరాయింపుల చట్టం పకడ్బందీగా లేకపోవడం, దానిని అమలు చేయాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో లేకపోవడం వల్ల ఇష్టం వచ్చినట్లుగా పార్టీ ఫిరాయింపులు సాగుతున్నాయి. ఇందుకు అన్ని పార్టీలది ఒకటే సిద్ధాంతం. దీనికి ఎక్కడో ఒకచోట తెరపడాలి. పార్టీ ఫిరాయింపులు, అవకాశవాద రాజకీయాలపై ప్రజలు నిలదీయడం అలవాటు చేసుకోవాలి.

# విమర్శలతో పాపాలను కడక్కోలేరు

## ● ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్26:** బిఆర్‌ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకున్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్‌ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్‌ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందేరాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్‌ఎస్ నేతలు తెలుసుకోవాలి. కవత పార్టీ నుంచి వెళ్లడానికి, ఆమె చేస్తున్న విమర్శలకు ముందు సమాధానం చెప్పాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.




# ఆర్థిక వృద్ధిపై మొండి బకాయిలదెబ్బ

## ● ఎగవేత దారుల్లో కనిపించని భయం

## ● సామాన్య ఖాతాదారులే బలిపశువులు

**ముంబయి,సెప్టెంబర్26:** పెద్దలు ఎగవేసిన మొత్తాల కారణంగా సామాన్యులకు గుదిబండగా మారింది. సామాన్యులు రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకర్లు పెద్దల అప్పులపై నోరు మెదపడం లేదు. మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. కొన్ని కేసుల్లో రుణగ్రహీతలను వదిలి బ్యాక్ అధికారులను బాధ్యులను చేస్తున్నారు.అక్రమ రుణాలకు సహకరించిన బ్యాంక్ అధికారులు మాత్రం ఊచలు లెక్కిస్తున్నారు. ఇలాంటి వారి భరతం పట్టే ఉపాయాలు ఆలోచించడం లేదు. తాజాగా బ్యాంకుల్లో దోపిడీ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాకట్టు బంగారాన్నిమాయం చేస్తున్నారు. నకిలీ బంగారంతో రుణాలు ఇప్పిస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నగదను మార్చేస్తున్నారు. ఇవి కొత్త తరహా మోసాలు బయట పడుతున్నాయి. సామాన్యుల రుణాల విషయంలో ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకులు పెద్దల విషయంలో మిన్నకుంటున్నారు. ఇకపోతే ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తతమని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండి బకాయిదారుల పేర్లను వెల్లడించాలని గతంలో సుప్రీం ఆదేశించినా ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండి బకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాభై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్తితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

# నిష్కామక కర్మ !

# (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,సెప్టెంబర్26:** యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమై పోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు.



# చివరి పరీక్షను ఇలా గెలుద్దాం!

**వరాహ ద్వాదశి**

జీవితంలోని ఆఖరి క్షణంలో చేసే ఆలోచన చివరి పరీక్షలాంటిది. ఈ చివరి పరీక్షకు జీవితాంతం సిద్ధం కావాలి. జీవితమంతా ఆ భగవతుణ్ణి స్మరించే సాధన చేయగలిగితే మన ఆఖరి క్షణాల్లో రాసే ఆ చిట్ట చివరి పరీక్షలో తప్పకుండా ఉత్తీర్ణులం అవుతాం. మనమందరం మన రోజువారీ జీవితాలలో తీరిక లేకుండా గడిపేస్తున్నాం. మనుగడ కోసం చేసే ఈ పోరాటంలో మనం ఎన్నో కష్ట సుఖాలను ఎదు ర్కొంటూ ఉంటాం. మన రోజువారీ విధులను నిర్వర్తిస్తూనే భగవంతుడికి చేరువయ్యే మార్గాన్ని 'భగవద్గీత' బోధించింది. అదే విధంగా మనకు ఎన్నో పండుగలు, విశేషమైన ఉత్సవాలు ఉన్నాయి. వాటిని జరుపుకోవడం ద్వారా భగవన్నామస్మరణను మరింత ఎక్కువగా చేసుకోవచ్చు. భగవం తుణ్ణి, ఆయన దివ్య లీలల్లోని అంతరార్థాన్నీ పరిపూర్ణంగా అర్థం చేసుకున్న వారు మోక్షాన్ని పొందుతారని, భగవత్ సన్నిధానాన్ని చేరుకుంటారనీ పెద్దలు చెప్పారు. అటువంటి ఒక అవకాశమే శ్రీ వరాహ ద్వాదశి. ఇది శ్రీ వరాహస్వామిగామహా విష్ణువు అవత రించిన రోజు.

**వరాహస్వామి వాగ్దానం**

శ్రీ వరాహావతార లీలను ప్రపంచవ్యాప్త



హరేకృష్ణ ఉద్యమ సంస్థా పకాచార్యుడైన శ్రీల ప్రభుపాదులు వివరిస్తూ "సృష్టి ఆరంభం నుంచి దేవతలు, దైత్యులు అనే ఇరు వర్గాల వారు విశ్వంలోని లోకాలన్నిటినీ శాసించేవారు. భగవంతుడు ఏర్పరచిన ఈ సృష్టిలో నిర్దిష్ట నియమానుసారం... గ్రహాలన్నీ అంతరిక్షంలో తేలియాడుతూ ఉండేవి. వాటిలో కొన్ని జలాలతో నిండి ఉండగా, మిగిలిన సగం అసంఖ్యాకమైన గ్రహాలతో కూడిన లోకాలతో నిండి ఉండేది. ఈ గ్రహాలు కక్ష్యలో తిరిగే క్రమానికి అసురుడైన హిరణ్యాక్షుడు విఘాతం కలిగించాడు. దీనితో భూలోకం తన భార రహిత స్థితిని కోల్పోయి జలాలలోకి జారి పోయింది. ఆ సమయంలో... ఈ జగత్తుకు స్థితికారకుడైన మహా విష్ణువు... భీకరమైన సూకర రూపాన్ని ధరించి, తన దంతాలతో భూమండలాన్ని జలాల నుంచి పైకి ఎత్తి పట్టాడు. ఆ సందర్భంలో వరాహస్వామిని హిరణ్యాక్షుడు అడ్డగించబోగా... స్వామి తన దంతాలతో అతణ్ణి గుచ్చి సంహరించాడు. భగవంతుడి అవతారాలకు ఉన్న విశిష్టత ఇదే. అసాధారణమైన పరిస్థితుల్లోనే ఆయన అవతరిస్తాడు. మనుష్యుడి ఆలోచనకైనా అందని పరమాద్భుతమైన రీతిలో తన లీలలను ప్రదర్శిస్తాడు. అటువంటి భగవంతుణ్ణి సదా స్మరించుకోవడమే ముక్తికి మార్గం అని పురాణాలు చెబుతున్నాయి. మరి మేము ప్రతిరోజూ భగవన్నామ స్మరణ చేస్తున్నాం. కానీ జీవితంలోని ఆఖరి క్షణంలో దేవుణ్ణి స్మరించుకోలేని ప్రమాదకర పరిస్థితిలో ఉంటే ఎలా? అని కొందరు భక్తులకు సందేహం కలుగవచ్చు. "ఒకవేళ నా భక్తుడు మరణ సమయంలో దేహానికి కలిగే అవాంతరాల కారణంగా నన్ను స్మరించలేకపోతే... నేనే నా భక్తుణ్ణి స్మరించి, నా దివ్య ధామానికి తీసుకువెళ్తాను" అని 'వరాహ పురాణం'లో శ్రీవరాహస్వామి చేసిన వాగ్దానం... ఆ సందేహానికి సమాధానం ఇస్తుంది. వరాహ ద్వాదశి రోజున... వరాహమూర్తిని స్మరించాలి. హరేకృష్ణ మంత్రాన్ని జపించాలి. అన్నదానం, గోసేవలను నిర్వహించడం వల్ల స్వామి అనుగ్రహం కలుగుతుంది.

## శనిదేవుడు మోసుకొస్తున్న లక్ష్మీ యోగం..ఈ రాశుల వారి జతకాలు మారిపోయినట్టే..!

భారతీయ జ్యోతిషశాస్త్రంలో శనిని ఒక ముఖ్యమైన గ్రహంగా పరిగణిస్తారు. దీనిని కర్మ కారకుడిగా, న్యాయానికి అధిపతిగా భావిస్తారు. శని వ్యక్తి యొక్క కర్మలను బట్టి ఫలితాలను ఇస్తాడు అని నమ్ముతారు. శని అనుగ్రహం ఉంటే, వ్యక్తికి కష్టపడే తత్వం, నిబద్ధత, మరియు ఓర్పు వంటి లక్షణాలు లభిస్తాయి. వారు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారు మరియు సమాజంలో గౌరవం పొందుతారు. శని దోషం ఉంటే, వ్యక్తి అనేక సమస్య



లను ఎదుర్కోవలసి వస్తుంది. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, మరియు ఉద్యోగంలో ఒత్తిడి వంటివి కలుగుతాయి. శనిదేవుని అనుగ్రహం ప్రధానం గా కొన్ని రాశుల వారి మీద చూపించనుంది. ఆ రాశులను ఓసారి పరిశీలిస్తే శని దేవుడికి అత్యంత ఇష్టమైన రాశులలో కుంభ రాశి కూడా ఒకటి. కుంభ రాశి వారికి శనిదేవుని అనుగ్రహం పుష్కలంగా ఉంటుంది. ఈ రాశి వారు ఎప్పుడు ఉల్లాసంగా ఉంటారు. ఈ రాశి వారు సాధారణంగా యాక్టివ్‌గా ఉంటారు. సమాజంలోమంచి పేరు గౌరవం పొందుతారు. పని ప్రదేశంలో ప్రశంసలు అందుతారు.

# స్థిరమైన బుద్ధి

మన జీవిత ప్రయాణం లో మనం ఎన్నో విషయాల ను వింటూ ఉంటాం. వాటిలో ఒకే అంశం గురించి విరుద్ధమైన అభిప్రాయాలు ఉంటాయి. ఇది మనకు కలవరపాటు కలిగిస్తాయి. వార్తలు కావచ్చు, ఇతరుల అనుభవాలు కావచ్చు, నమ్మకాలు కావచ్చు. వాటి మీద వివిధ అభిప్రాయాలు, వాదనలు విన్నప్పుడు కూడా మన బుద్ధి స్థిరంగా ఉన్నప్పుడే అత్యున్నతమైన యోగ స్థితిని పొందుతామని 'భగవద్గీత'లో శ్రీకృష్ణుడు బోధించాడు. దీనిలోని అంతరార్థాన్ని అవగాహన చేసుకోవడానికి చెట్టు సరైన ఉదాహరణ. చెట్టు పైభాగం మనకు కనిపిస్తుంది. దాని కింది భాగం వేర్ల మూల వ్యవస్థతో కూడి ఉంటుంది. అది బయటకు కనిపించదు. పైభాగం తీవ్రమైన గాలులకు ఊగుతూ ఉంటుంది. కానీ దానివల్ల వేర్ల వ్యవస్థ ప్రభావితం కాదు. ఎగువ భాగం బాహ్య శక్తుల



ప్రభావంతో ఊగిపోతూ ఉంటే... దిగువ భాగం నిశ్చలంగా, సమాధి స్థితిలో ఉన్నట్టు ఉంటుంది. అది స్థిరంగా ఉడడంతోపాటు మొత్తం చెట్టుకు పోషకాహారాన్ని అందించే బాధ్యతను నిర్వహిస్తుంది. బాహ్యాభాగం ఊగిసలాడుతూ... అంతర్గతంగా నిశ్చలంగా ఉండడమే చెట్టుకు యోగ స్థితి. అజ్ఞాన స్థితిలో ఉన్నప్పుడు మన బుద్ధి చంచలంగా ఉంటుంది. అది బయటి విషయాల ప్రభావానికి గురైదానంతట అదే ఊగిసలాడుతూ ఉంటుంది. తాత్కాలికమైన స్పందనలు, ఉద్వేగాలు, కోపాల రూపంలో ఈ ఊగిసలాట మన నుంచి బయటకు వస్తుంది. మన జీవితాలను సమస్యాత్మకం చేస్తుంది. మన వ్యక్తిగత జీవితాలనే కాదు, మన కుటుంబ సభ్యుల జీవితాలను, మనం పని చేసే చోట తోటి వారి జీవితాలను కూడా ఇది సమస్యాత్మకంగా మారుస్తుంది. కొందరు ఈ ఊగిసలాటను అణచివెయ్యడం కోసం ముఖానికి ఒక ముసుగు తొడుక్కుంటారు. అందరిముందూ ధైర్యంగా, ఆహ్లాదంగా ఉన్నట్టు ప్రవర్తిస్తారు. కానీ ఇది ఎక్కువకాలం సాగదు. ఈ బాహ్యమైన ఊగిసలాటలు అనిత్యమైనవని తెలుసుకొని... నిశ్చలంగా ఉన్న అంతరాత్మను చేరుకోవడమే దీనికి పరిష్కారమని శ్రీకృష్ణుడు స్పష్టం చేశాడు.

# శాంతిపథంలో తొలి మెట్టు

మనం చదువుకోవాలంటే బడికి వెళ్ళాలి. ఆడుకోవాలంటే ఆట వస్తువులు బజార్లో దొరుకుతాయి. ఇలా మనకు కావలసింది ఏదైనా మన దగ్గర లేదనే విషయాన్ని ప్రపంచం మనకు నేర్పుతుంది. శాంతి విషయంలోనూ ఇలాగే ఆలోచిస్తాం. కానీ అది ఎక్కడో బయట ఉండదు. మన లోపలే ఉంటుంది. ఇది మనం తెలుసుకోవలసిన అతి ముఖ్యమైన విషయం. శాంతి పథంలో ఇదే తొలిమెట్టు.

**శాంతి మీలోనే ఉంది :** మీరు తొలి అడుగు వెయ్యవలసింది ముందుకు కాదనీ, వెనక్కి అనీ నేను చెప్పినప్పుడు చాలామంది 'ఎప్పుడూ ముందుకే అడుగు వెయ్యాలి కదా!' అని ఆలోచిస్తూ ఉంటారు. కానీ మనం ముందుకు కాదు, లోపలివైపు అడుగు వెయ్యాలి. ఎందుకంటే మీకు అవసరమైన శాంతి మీలోనే నిక్షిప్తం అయి ఉంది. ఇప్పుడు కూడా ఉంది. మీరు కోపంతో రగిలిపోతున్న సమయంలో కూడా ఉంటుంది. అలాగే మీరు దుఃఖంలో విల విలలాడిపోతున్న సమయంలో, సుఖసంతోషాలతో తులతూగుతున్న సమయంలో కూడా ఉంటుంది. ప్రపంచంలో ఎవరు ఎక్కడ ఉన్నా, కటిక పేదవారైనా, గొప్ప ఐశ్వర్య వంతులైనా ప్రతి ఒక్కరూ దాన్ని స్వయంగా అనుభూతి పొందవచ్చు.

**అది అసాధ్యం కాదు**

ఎవరికో దాహంగా ఉందని తెలిసి... నేను నాలుగు గ్లాసుల నీరు ఇచ్చి వచ్చాను. "అతని దాహం తీరిపోయి ఉంటు ందా?" అని



ఎవరైనా అడిగిత "నేను నాలుగు గ్లాసుల నీరు ఇచ్చి వచ్చాను, తప్పకుండా తీరిపోయి ఉంటుంది" అని చెబుతాను. కానీ ఆ వ్యక్తి నీరు తాగకుండా ఉంటే దాహం ఎలా తీరుతుంది? శాంతి విషయంలో కూడా ఇలాగే జరుగుతుంది. యుద్ధాలు జరగకపోతే శాంతి ఏర్పడుతుందని భావిస్తారు. కానీ శాంతిగా ఉన్నప్పుడు యుద్ధం ఎలా మొదలైంది? కాబట్టి ఏవైతే జరుగుతున్నాయో వాటన్నిటికీ కారణం శాంతి లోపించడం. 'ఇంతమందిని శాంతి పథంలో నడిపించడం అసాధ్యం' అని మీకు అనిపించవచ్చు.

కానీ ఈ ప్రపంచంలో యాభై శాతం మంది శాంతిపథంలో అడుగు పెట్టినా మిగిలిన వారిపై ఆ ప్రభావం తప్పకుండా ఉంటుంది. మీరు గడిపే ఏ క్షణమైన మళ్ళీ తిరిగిరాదని గుర్తించి, ప్రతి రోజునూ కాపాడు కోవాలి. వృథాగా గడిచి పోకుండా చూసుకోవాలి.

# భీష్మ ఏకాదశి.. ఆ రోజు ఏం చేస్తే మంచిదంటే..?

ఏడాదికి 12 మాసాలు వాటిలో అత్యంత పవిత్రమైన మాసాల్లో ఒకటి మాఘమాసం. ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడికి ప్రీతికరమైన మాసం ఇది. ఈ మాసంలో చేసే నదీ, సముద్ర స్నానం కానీ పూజలకు కానీ ఎంతో ప్రత్యేకత ఉంటుంది. అటువంటి మాఘ మాసంలో శుక్లపక్ష ఏకాదశిని.. భీష్మ ఏకాదశిగా జరుపుకొంటారు. భీష్మ ఏకాదశి రోజు విష్ణు సహస్రనామాలు చదివితే అద్భుతమైన ఫలితం ఉంటుందని శాస్త్ర పండితులు వివరిస్తున్నారు. ఈ భీష్మ ఏకాదశిని జయ ఏకాదశి, అంతర్వేది ఏకాదశి అని కూడా పిలుస్తారని చెబుతున్నారు.

**భీష్మ ఏకాదశి రోజు.. వీటిని తప్పక పాటించాలి :**



భీష్మ ఏకాదశి రోజు ఇంటిని శుభ్రంగా ఉంచుకోవాలి. గడపకు పసుపు, కుంకుమ రాసి గుమ్మానికి తోరణాలు కట్టాలి. తల స్నానం చేసి పసుపు రంగు దుస్తులు లేదంటే సుచిగా ఉన్న దుస్తులను ధరించి శ్రీమహా విష్ణువును ఆరాధించాలి. ఉపవాసం ఉండాలి. రాత్రి జాగరణ చేస్తే ఇంకా మంచిది. భీష్ముడు తండ్రికి ఇచ్చిన మాటని నిలబెట్టుకోవాలని జీవితాంతం బ్రహ్మచారిగా ఉన్నారు. విష్ణు సహస్రనామాలు చదవడం వల్ల దు:ఖాల నుంచి బయట పడవచ్చు. కురుక్షేత్ర యుద్ధంలో భీష్ముడు గాయపడతాడు. ఆయన అంపశయ్యపై ఉన్నప్పుడు ధర్మరాజుకు విష్ణు సహస్రనామాన్ని బోధిస్తాడు. ఈ పరమ పవిత్రమైన రోజుని భీష్మ ఏకాదశిగా ప్రజలంతా జరుపుకొంటారు. విష్ణు సహస్రనామాల జపించడం వల్లే.. కురుక్షేత్ర యుద్ధంలో పాండవులు విజయాన్ని అందుకున్నారని చెబుతారు. అదీకాక విష్ణు సహస్రనామ పారాయణం చాలా విశిష్టమైనది. ఇది ప్రతి రోజు పారాయణం చేయడం వల్ల విశేష ఫలితం సంప్రాప్తిస్తుందని చెబుతారు.

# మహా కుంభమేళాలో నాగ సాధువులు.. వారి గురించి ఈ ఆశ్చర్యకర విషయాలు తెలుసా?

ప్రస్తుతం ప్రయోగరాజ్‌లో జరుగుతున్న కుంభ మేళాలో తొలి రోజు పవిత్ర స్నానం ఆచ రించిన నాగ సాధువులు సాధారణ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. నాగసాధువులు స్నానం చేయడం వల్ల పుణ్య జలాలకు మరింత పవిత్రత వస్తుందని అందరూ భావిస్తారు. అందుకే కుంభమేళా సమయంలో తొలి స్నానాన్ని నాగసాధువులకు కేటాయిస్తారు. తల నుంచి కాలి వరకు బూడిద.. త్రిశూలాలు, కత్తులు, ఢమరకం ధరించి విచిత్ర ఆహార్యం.. వాళ్లకు బంధాలు, అనుభంధాలు ఉండవు. సర్వం పరి త్యజించిన సన్యాసులు. చలి కాలమైనా, వేసవి కాలమైనా దిగంబరులుగానే ఉంటారు. జనావాసాలకు దూరంగా సాధనే ప్రపంచంగా



గడుపుతారు. కుంభమేళా సమయంలో మాత్రమే జన సామాన్యంతో కలుస్తారు. ప్రస్తుతం ప్రయోగరాజ్ లో జరుగుతున్న కుంభమేళా లో తొలి రోజు పవిత్ర స్నానం ఆచరించిన నాగ సాధువులు సాధారణ భక్తులను మంత్ర ముగ్ధుల ను చేశారు నాగసాధువులు స్నానం చేయడం వల్ల పుణ్య జలాలకు మరింత పవిత్రత వస్తుందని అందరూ భావిస్తారు. అందుకే కుంభమేళా సమయంలో తొలి స్నానాన్ని నాగ సాధువులకు కేటాయిస్తారు. బూడిద, భస్మం, గంధం మొదలైన అలంకరణలతో వచ్చే నాగ సాధువులు పవిత్ర స్నానం తర్వాత తిరిగి జన సామాన్యులకు దూరం అయిపోతారు.

ప్రపంచం లోనే అతి పెద్ద మత సమ్మేళనం అయిన కుంభమేళా ప్రారంభం కాగానే, నాగ సాధువుల గురించి చర్చ మళ్లీ మరోసారి తెర పైకి వచ్చింది. దేవాలయాలలో పూజారులు లేదా మఠాలలో నివసించే సన్యాసుల వలే కాకుండా, నాగ సాధువులు పవిత్ర స్నానం తర్వాత మళ్లీ కనిపించరు.

# లక్ష్మీదేవికి గుడ్లగూబ, విష్ణుమూర్తికి గరుత్మంతుడు వాహనం ఎలా అయ్యిందంటే..

నారదుడు గానబంధు వద్ద సంగీతం వెయ్యేళ్ల పాటు నేర్చుకున్నాడట. కఠోర దీక్షతో నారదుడు 3,60.006 రాగాలలో మంచి ప్రావీణ్యం గడించాడు. సహ పాఠకులంతా పొగిడేస్తుంటే సంగీతంలో తనకు తిరుగులేదనే గర్వంతో ఉబ్బి పోయాడు. నారదుడి ఆనందానికి అవధు ల్లేకుండా పోయాయి. ఇక ఆనందంతో గురువు ఉలూకపతి వద్దకు వెళ్లి గురు దక్షిణగా ఏం కావాలో కోరుకోమన్నాడు. దీనికి ఉలూకపతి ఈ ధరాతలం ఉన్నంత వరకూ సంగీత కళతో పాటు తాను కూడా గుర్తుండిపోయే వరాన్ని ప్రసాదించమని కోరాడు. అలా తన మనసు లోని మాట బయట పెట్టాడు. నారదుడు మాత్రం అది చాలా చిన్న కోరిక అని.. అది తను తీర్చాల్సిన అవసరం లేదని.. ఉలూకపతికి ఉన్న సంగీత పాండిత్యమే తీర్చుతుందని చెప్పాడు. భూమిపై సంగీతకళ నిలిచియున్నంత వరకు మీ కీర్తికి ఢోకా లేదని తెలిపాడు. తనకు





సంగీత విద్యను నేర్చినందుకు ప్రతిగా తానే గురుదక్షిణ చెల్లిస్తానని చెప్పాడు. గురుదక్షిణగా లక్ష్మీనారాయణుల కటాక్షము, వారి సేవా భాగ్యమును, శాశ్వత సన్నిధానమును ప్రసాధిస్తున్నానని నారదుడు వెల్లడించాడు. అలాగే ప్రళయం సంభవించినవేళ శ్రీ మహావిష్ణువునకు గరుత్మంతునివలె శ్రీమహాలక్ష్మికి నీవు వాహనమై తరిస్తావని చెప్పాడు. నారదుడు ఇచ్చిన వరంతో ఉలూకపతి.. శ్రీ మహావిష్ణువునకు గరుత్మంతునివలె శ్రీమహాలక్ష్మికి వాహనంగా మారాడు.

# థార్ ఎడారి సమీపంలోని ఈ ఆలయాల గురించి తెలిస్తే..

రాజస్థాన్‌లోని బార్మర్ నుంచి 35 కి.మీ దూరంలో, థార్ ఎడారి సమీపంలో ఉన్న పట్టణంలో ఐదు దేవాలయాలున్నాయని తెలుసుకున్నాం కదా. ఇప్పటికే బార్మర్ కొండపై ఉన్న రెండు ఆలయాల గురించి తెలుసుకున్నాం కదా.. ఇప్పుడు మిగిలిన మూడు ఆలయాల గురించి తెలుసుకుందాం. 3వ శతాబ్దంలో నిర్మించబడిన అతి పురాతన ఆలయం శ్రీ నకోడ జైన్ దైవాలయం. ఈ ఆలయాన్ని చాలా సార్లు పునర్నిర్మాణం జరిగింది. ఈ ఆలయాన్ని 13వ శతాబ్దంలో ఆలంషా ఆక్రమించి దోచుకున్నాడు. అయితే ఈ ఆలయంలోని విగ్రహాన్ని స్థానికులు దాచడంతో ఆలంషాకు చిక్కలేదు. ఆ తరువాత 15వ శతాబ్దంలో విగ్ర




హం తిరిగి తీసుకొచ్చి ఆలయాన్ని పునరుద్ధరించారు. ఈ ఆలయాల్లో మిగిలిన రెండు దేవాలయాల్లో ఒకటి.. దేవక-సూర్య దేవాలయం. ఈ ఆలయాన్ని 12వ లేదా 13వ శతాబ్దంలో బార్మర్ నుండి 62 కి.మీ.ల దూరంలో బార్మర్-జైసల్మేర్ రోడ్డు వెంబడి ఉన్న దేవ్కా అనే చిన్న గ్రామంలో ఉన్న ఈ ఆలయ నిర్మాణం జరిగింది. ఈ ఆలయం అద్భుతమైన వాసు శిల్పకళకు నిలువెత్తు నిదర్శనం. ఈ గ్రామంలో గణేశుడి రాతి శిల్పాలున్న మరో రెండు దేవాలయాల శిథిలాలు కూడా ఉన్నాయి. జసోల్‌లో రాణి భటియాని అనే ఆలయం ఉంది. రాణి భటియాని మంగనియార్‌కు దివ్య దర్శనం ఇచ్చినట్లు చెబుతారు.

కాబట్టి రాణి భటియాని.. మంగనియర్ బార్డ్ కమ్యూనిటీ ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ దేవతను మజిసా లేదా తల్లి అని కూడా పిలుస్తారు. రాజపుత్ర రాణి అయిన ఆమె తర్వాతి కాలంలో దేవతగా మారిందట.

# తిరునల్లార్ శని దేవాలయంలోని నల పుష్కరిణి విశిష్టత

తమిళనాడు రాష్ట్రంలోని తంజావూర్ జిల్లాలో రెండు నదుల మధ్య తిరునల్లార్ శని దేవాలయం ఉంది. ఈ ఆలయంలో శనితో పాటు శివుడు కూడా కొలువై ఉన్నాడు. ఇక్కడ ముందుగా శనీశ్వరుడిని దర్శించుకున్న మీదట శివుడిని దర్శించుకుంటారు. ఇక్కడ ఉన్న నల పుష్కరిణిలో స్నానమాచరిస్తే సకల శని దోషాలు తొలగిపోతాయని చెబుతారు. అందుకే భక్తులు తప్పనిసరిగా ఇక్కడకు వస్తే నలపుష్కరిణిలో స్నానమాచరిస్తారు. నలపుష్కరిణి విశిష్టతను తెలిపే కథ ఒకటుంది. అదేంటో ఇప్పుడు తెలుసుకుందాం. విదర్భ చక్రవర్తి భీమునికి దమయంతి అనే కూతురు ఉంది. ఆమె అపురూపమైన అందగత్తె. ఆమె ముగ్ధ మనోహర రూపానికి రాజులు, దేవతలంతా దాసోహమై ఆమెను వివాహం చేసుకునేందుకు యత్నించారు. దమయంతి మాత్రం వారం దరినీ కాదని నల మహారాజును వివాహం చేసుకుంది. తమను కాదని నల మహారాజును దమయంతి వివాహం చేసుకోవడం దేవతలకు అస్సలు నచ్చలేదట. వారంతా శని దేవుని వద్దకు వెళ్లి ఆ జంటను ఇబ్బందులు పెట్టమని



వేడుకున్నారంట. సరేనన్న శనీశ్వరుడు నలుడిని అష్టకష్టాల పాలు చేశాడట. రాజ్యం, సిరి సంపదలు అన్నీ పోవడంతో బంధువులు కూడా దూరం పెట్టారట. చివరకు నలుడికి భార్య కూడా దూరమైందట. దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించాడు. దేశదేశాలు తిరిగి తిరునల్లార్ శని దేవాలయానికి వచ్చి అక్కడి పుష్కరిణిలోస్నానమాచరించి శివుడిని పూజించాడట.

అంతే నలునికి శని బాధలు తొలగిపోయి ఆయన రాజ్యం ఆయనకు దక్కిందట. అందుకే ఈ పుష్కరిణికి 'నలతీర్థం' అని పేరు వచ్చింది.

చర్చ
తెలంగాణ దిన పత్రిక
శనివారం, సెప్టెంబర్ 27, 2025





# ఫైనల్‌లో పాకిస్తాన్‌తో తలపడనున్న భారత్

ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ భారత్, పాకిస్తాన్ మధ్య జరగనుంది. ఆసియా కప్ చరిత్రలో ఇరు జట్లు టైటిల్ కోసం తలపడటం ఇదే తొలిసారి. ఈ సీజన్‌లో ఇరు జట్లు 2 సార్లు తలపడ్డాయి. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన రెండు మ్యాచ్‌లలోనూ టీమ్ ఇండియానే గెలిచింది. అయితే ఇప్పుడు ఫైనల్, సూర్యకుమార్ యాదవ్ అండ్ టీమ్ సల్మాన్ అలీ ఆగా, అతని ఆటగాళ్లను తేలిగ్గా తీసుకోకూడదు భారత క్రికెట్ జట్టు గ్రూప్ దశలో మూడు మ్యాచ్‌లను గెలుచుకుంది, ఇందులో పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ కూడా ఉంది. సూపర్-4లో రెండు మ్యాచ్‌లు గెలిచి టీమ్ ఇండియా ఆసియా కప్ 2025 ఫైనల్‌కు చేరుకుంది, దీని మొదటి మ్యాచ్ కూడా పాకిస్తాన్‌తోనే జరిగింది. సూపర్-4లో మొదటి మ్యాచ్‌లో టీమ్ ఇండియాతో ఓడిపోయిన తర్వాత పాకిస్తాన్ శ్రీలంక, బంగ్లాదేశ్‌లను ఓడించింది. ఫైనల్ మ్యాచ్ ఆదివారం, సెప్టెంబర్ 28న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. భారతదేశం సమయం ప్రకారం ఫైనల్ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సమయంలో యూఏఈలో సాయంత్రం 6:30 అవుతుంది.గ్రూప్ దశలో ఈ రెండు జట్లు తలపడినప్పుడు భారత్ 7 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు తీశాడు. భారత్ తరఫున సూర్యకుమార్ యాదవ్ (47) అత్యధిక పరుగులు చేశాడు. సూపర్-4లో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది, అభిషేక్ శర్మ పాకిస్తాన్ బౌలర్లను చితకబాదాడు. అతను 39 బంతుల్లో 74 పరుగులు చేశాడు. ఇప్పుడు వరుసగా మూడో ఆదివారం మరోసారి భారత్, పాకిస్తాన్ మ్యాచ్ జరగనుంది, అయితే ఇది గత రెండు మ్యాచ్‌ల కంటే పెద్దది. ఎందుకంటే ఇది టైటిల్ కోసం పోరాటం. ఇప్పటికే రెండుసార్లు ఓడిపోయి తీవ్ర అవమానాలు ఎదుర్కొంటున్న పాకిస్తాన్ ఎలాగైనా భారత్‌పై పైచేయి సాధించాలనే కసితో ఉంది. అందుకే ఈసారి కచ్చితంగా భారత్ అందుకు తగ్గట్టుగానే పకడ్బంధిగా రెడీ అవుతోంది. సెప్టెంబర్ 2022లో పాకిస్తాన్ భారత్‌ను ఓడించింది, ఆ తర్వాత భారత్ పాకిస్తాన్‌ను వరుసగా 5 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఓడించింది. హెడ్ టు హెడ్‌లో భారత్దే పైచేయి. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఆసియా కప్‌కు అధికారిక బ్రాడ్‌కాస్టర్. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది.సోనీ లివ్ , ఫ్యాన్ కోడ్ యాప్, వెబ్‌సైట్‌లో భారత్, పాకిస్తాన్ ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది.

## 9 ఫోర్లు, 12 సిక్సర్లతో
# వైభవ్ సంభవం



టీమిండియా అండర్ 19 ఆటగాడు వైభవ్ సూర్యవంశీ తన తొలి ఆస్ట్రేలియా వైట్-బాల్ సిరీస్‌లో 124 పరుగులు చేసి అదరగొట్టాడు. ఇంగ్లాండ్ పర్యటనలో తన ప్రతాపం చూపించిన వైభవ్.. ఇప్పుడుమరోసారి తన బ్యాట్‌తో రుచి చూపించాడు. ఆస్ట్రేలియాలో జరిగిన మూడు మ్యాచ్‌ల అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ 110 బంతులు ఎదుర్కొని 41.33 సగటు, 112.72 స్ట్రైక్ రేట్‌తో కేవలం 124 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లలో అతడి బ్యాట్ నుంచి 9 సిక్సర్లు, 12 ఫోర్లు వచ్చాయి. ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ అండర్-19 జట్టు సిరీస్ గెలుచుకుంది. సెప్టెంబర్ 24న బ్రిస్బేన్‌లోని ఇయాన్ హీలీ ఓవల్‌లో జరిగిన రెండవ యూత్ వన్డేలో భారత అండర్ 19 జట్టు ఆస్ట్రేలియా అండర్ 19 జట్టును 51 పరుగుల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా జట్టుకు వైభవ్ సూర్యవంశీ (68 బంతుల్లో 70), విహాన్ మల్హోత్రా (74 బంతుల్లో 70), అభిజ్ఞాన్ కుందు (64 బంతుల్లో 71) అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో 49.4 ఓవర్లలో 300 పరుగులకు ఆలౌటైంది. దీనికి సమాధానంగా ఆస్ట్రేలియా 47.2 ఓవర్లలో 249 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ ఆయుష్ మాత్రే(3/27, 4 ఓవర్లు) మూడు వికెట్లు పడగొట్టి కీలక పాత్ర పోషించాడు. మరోవైపు కనిష్క్ చౌహాన్ పది ఓవర్లలో రెండు వికెట్లు (2/50) తీసుకున్నాడు. ఆయుష్ మాత్రే రెండు బంతుల్లోనే డకౌట్ అయి పెవిలియన్‌కు చేరడంతో భారత్‌కు గొప్ప ఆరంభం లభించలేదు. ఆ తర్వాత విహాన్ మల్హోత్రా, వైభవ్ సూర్యవంశీతో కలిసి 111 బంతుల్లో రెండో వికెట్‌కు 117 పరుగులు జోడించారు. సూర్యవంశీ 54 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేశాడు. తన మైలురాయిని చేరుకున్న తర్వాత గేర్ మార్చి.. మొత్తంగా 68 బంతుల్లో 70 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అతడు అవుట్ అనంతరం విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుందు భారత్ 300 పరుగులు చేయడంలో

## టీమిండియా టెస్ట్ టీమ్ నుంచి
# కరుణ్ నాయర్ ఔట్..



వెస్టిండీస్‌తో సొంతగడ్డపై జరిగే టెస్ట్ సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్‌కు చోటు దక్కలేదు. 8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనలో నాలుగు టెస్ట్‌ల్లో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. దాంతో అతనిపై వేటు పడింది. తాజాగా తన వేటుపై స్పందించిన కరుణ్ నాయర్ నిరాశ వ్యక్తం చేశాడు. తనను ఎందుకు తప్పించారో తెలియదని, సెలెక్టర్లనే అడగాలని తెలిపాడు.'నాకు ఏం చెప్పాలో తెలియడం లేదు. మాటలు రావడం లేదు. దీని గురించి మీరు సెలెక్టర్లనే అడగాలి. ఇంగ్లండ్‌తో ఆఖరి టెస్ట్‌లో నేను 50 పరుగులు చేశాను. తొలి ఇన్నింగ్స్‌లో నేనే టాప్ స్కోరర్‌గా నిలిచాను. జట్టుకు నా వంతు సహాయ సహకారాన్ని అందించాను. ముఖ్యంగా ఆ మ్యాచ్‌లో మేం విజయం సాధించాం. కానీ సెలెక్టర్లు ఈ విషయాన్ని పట్టించుకోలేదు. నాకు జట్టులో స్థానం ఉంటు ందని భావించాను.ప్రస్తుతానికి నేను చేయగలిగేది కూడా ఏమీ లేదు. నేను మరింత కష్టపడాలి. నా కెరీర్ గురించి నేను చాలా క్లారిటీతో ఉన్నాను. నా సాయశక్తులా ప్రయత్నించాను. కానీ సెలెక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. వారి నిర్ణయాన్ని గౌరవిం చాలి. ఇప్పుడు నేను రంజీ ట్రోఫీ కోసం సిద్ధమవు తున్నాను.'అని కరుణ్ నాయర్ చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్ పర్యటనలో తాము ఆశించిన రీతిలో రాణించకపోవడంతోనే కరుణ్ నాయర్‌పై వేటు వేసామని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. జట్టు ప్రకటన అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చాడు. 'ఇంగ్లండ్ పర్యటనలో కరుణ్ నాయర్ నుంచి మేం మరింత నిలకడైన ప్రదర్శనను ఆశించాం. మేం అందరికీ 15-20 టెస్ట్ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఇవ్వలేం.'అని గవాస్కర్ సమాధానమి చ్చాడు. అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్ వేదికగా భారత్, వెస్టిండీస్ మధ్య తొలి టెస్ట్ ప్రారంభం కానుంది.వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు..శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా(వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్,కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్. జగదీశన్ (వికెట్ కీపర్), సాయి

# భారత్‌ను రెచ్చగొట్టేందుకు ఆ సైగలు చేయలేదు

• పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) ముందు పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్ ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. తాను ఎలాంటి తప్పిదం చేయలేదని గట్టిగా వాదించినట్లు తెలుస్తోంది. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హరీస్ రౌఫ్ వివాదాస్పద సంజ్ఞలు చేసిన సంగతి తెలిసిందే. భారత్‌కు చెందిన జెట్ ఫ్లైట్స్‌ను కూల్చేశామని ప్రేక్షకులకు తెలియజేస్తూ .. 6-0 అనే సంజ్ఞలు చేశాడు.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత సాయుధ బలగాలు ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిభిరాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ దాడుల సమయంలో భారత్‌కు చెందిన 6 రాఫెల్ యుద్ధ విమానాలను కూల్చినట్లు పాకిస్థాన్ అబద్ధపు ప్రకటన చేసింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటి వరకు ప్రపంచానికి చూపించలేదు. కానీ భారత్‌పై తామే యుద్ధం గెలిచామని సంబరాలు చేసుకుంది. భారత్‌తో మ్యాచ్‌లోనూ ఇదే విషయాన్ని తెలియజేస్తూ హరీస్ రౌఫ్ 6-0 సంజ్ఞలు చేశాడు. అంతేకాకుండా కవ్వింపులకు పాల్పడుతూ భారత్ ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగాడు.అయితే హరీస్ రౌఫ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా భారత అభిమానులు అతన్ని సోషల్ మీడియా వేదికగా ఏకిపారేసారు. అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే అతన్ని ఐసీసీ వివరణ కోరగా.. తాను భారత్‌ను ఉద్దేశించి ఆ సంజ్ఞలు చేయలేదని వాదించినట్లు సమాచారం. హాఫ్ సెంచరీ అనంతరం గన్ ఎక్కుపెట్టి సంబరాలు చేసుకున్న పాకిస్థాన్ ఓపెనర్ సహిబ్‌జాద్ ఫర్హాన్ సైతం.. ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తన సంబరాల వెనుక ఎలాంటి రాజకీయపరమైన చర్య లేదని, గతంలో ధోనీ, కోహ్లీ కూడా ఇలా సంబరాలు చేసుకున్నారని ఫర్హాన్ ఐసీసీకి వివరణ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఈ ఇద్దరి మ్యాచ్ ఫీజులో ఐసీసీ కోత విధించే అవకాశం ఉంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయనుంది. క్రికెట్ మ్యాచ్‌లో రాజకీయపరమైన విషయాలను ప్రస్తావించడం, సంజ్ఞలు చేయడం రూల్స్‌కు విరుద్ధం. ఇక పాక్‌పై విజయాన్ని భారత సాయుధ బలగాలకు అంకితం చేసిన సూర్యకుమార్ యాదవ్‌ను కూడా ఐసీసీ మందలించింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రకటనలు చేయవద్దని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది.



# భారత్‌ను ఓడించడం పాకిస్థాన్‌కు చాలా కష్టం


• పాకిస్థాన్ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్

ఆసియా కప్ 2025 టోర్నీలో మరోసారి భారత్, పాకిస్థాన్ జట్లు తలపడున్నాయి. ఇరు జట్లు ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకున్నాయి. ఆదివారం జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ టోర్నీలో ఇప్పటికే దాయాదీ దేశాలు రెండు సార్లు తలపడ్డాయి. అయితే ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసింది. తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో గెలిచిన భారత్.. రెండో మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఓడించింది. ముచ్చటగా మూడోసారి భారత్, పాక్‌లు ఫైనల్లో తలపడుతున్నాయి.ఆసియా కప్ చరిత్రలోనే భారత్, పాక్‌లు ఫైనల్లో తలపడటం ఇదే తొలిసారి. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు ఫైనల్లో భారత్‌ను ఓడిస్తామని పాకిస్థాన్ ఆటగాళ్లు సవాల్ విసిరారు. దాంతో ఈ మ్యాచ్‌పై మరింత హైప్ క్రియేట్ అయ్యింది.హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన భారత్‌ను ఓడించడం పాకిస్థాన్‌కు చాలా కష్టమని ఆ జట్టు మాజీ పేసర్ షోయబ్ అక్తర్ అన్నాడు. అయితే టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మను త్వరగా ఔట్ చేస్తే భారత్‌ను ఓడించవచ్చని పాక్ ఆటగాళ్లకు సూచించాడు. 'భారత్‌తో మ్యాచ్ అనగానే ఒత్తిడికి గురయ్యే మైండ్‌సెట్ నుంచి పాకిస్థాన్ ఆటగాళ్లు బయటకు రావాలి. బంగ్లాదేశ్‌పై ఎలా ఆడారో అలాగే భారత్‌ను ఓడించాలి. మొత్తం 20 ఓవర్లూ బౌలింగ్ చేయకుండా.. 10 వికెట్లు తీసేందుకు ప్రయత్నించాలి.ముఖ్యంగా అభిషేక్ శర్మను తొలి మూడు ఓవర్లలోనే ఔట్ చేయాలి. అప్పుడే భారత్‌పై ఒత్తిడి పెట్టవచ్చు. భారత్‌కు ఇప్పటి వరకు వచ్చిన ఆరం భాలన్నీ అభిషేక్ శర్మ అందించినవే. అభిషేక్ శర్మను ఔట్ చేయకపోతే మాత్రం పాకిస్థాన్ గెలవడం కష్టం. అభిషేక్ తప్పిదం చేయడం కూడా చాలా తక్కువ. కాబట్టి అతనిపై అటాకింగ్ బౌలింగ్ చేయాలి.

# భారత్-ఏ జట్టు ఐదు వికెట్ల తేడాతో విజయం



వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫామ్ అందుకున్నాడు. ఆస్ట్రేలియా-ఏ జరిగిన రెండో అనధికారిక టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో ఈ వెటరన్ టీమిండియా బ్యాటర్ భారీ శతకంతో చెలరేగాడు. 210 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 176 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతనికి తోడుగా సాయి సుదర్శన్(172 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 100) కూడా శతక్కొట్టడంతో ఈ మ్యాచ్‌లో భారత్-ఏ జట్టు ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది.412 పరుగుల భారీ లక్ష్యచేధనలో భారత్-ఏ 91.3 ఓవర్లలో 5 వికెట్లకు 413 పరుగులు చేసి గెలుపొందింది. రాహుల్, సాయి సుదర్శన్‌కు తోడుగా కెప్టెన్ ధ్రువ్ జురెల్(66 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 56) హాఫ్ సెంచరీతో రాణించాడు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(16 నాటౌట్)తో కలిసి కేఎల్ రాహుల్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా-ఏ జట్టు 420 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 194 పరుగులకే కుప్పకూలింది. సాయి సుదర్శన్(75) మినహా అంతా విఫలమయ్యారు. 226 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 185 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్, మనవ్ సుతార్ మూడేసి వికెట్లు తీయగా.. సిరాజ్, యశ్ ఠాకూర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌తో ఆధక్యంతో భారత్ ముందు 412 పరుగుల లక్ష్యం నమోదవ్వగా.. భారత్-ఏ 413 పరుగులు చేసి గెలుపొందింది. అక్టోబర్ 2 నుంచి సొంతగడ్డపై వెస్టిండీస్‌తో టీమిండియా రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. తొలి మ్యాచ్ అహ్మదాబాద్ వేదికగా జరగనుంది. ఈ టెస్ట్ సిరీస్ కోసం భారత సెలెక్షన్ కమిటీ 15 మంది సభ్యులతో కూడిన జట్టు ను ప్రకటించింది. ఇంగ్లండ్ పర్యటనలో విఫలమైన కరుణ్ నాయర్‌పై వేటు పడగా.. గాయంతో రిషభ్ పంత్ దూరమయ్యాడు. ఆకాష్ దీప్‌కు చోటు దక్కలేదు. రిషభ్ పంత్ గైర్హాజరీ నేపథ్యంలో వైస్ కెప్టెన్సీ బాధ్యతలు జడేజాకు దక్కాయి. భారత్-ఏ జట్టు తరఫున మెరుగైన ప్రదర్శన చేసిన దేవదత్ పడిక్కల్‌కు అవకాశం దక్కగా..అభిమన్యు ఈశ్వరన్‌కు నిరాశే ఎదురైంది.వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు..శుభ్‌మన్ (కెప్టెన్), రవీంద్ర జడేజా(వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్,కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్. జగదీశన్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్.



## రౌడీ హీరో రెండు పడవల ప్రయాణం

టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండకు ఈ మధ్య ఏం చేసినా పెద్దగా కలిసిరావడం లేదు. ఏ సినిమాకు ఆ సినిమా కోసం విజయ్ కష్టపడుతూనే ఉన్నప్పటికీ అతనికి సక్సెస్ మాత్రం దరి చేరడం లేదు. ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత ఎన్నో అంచనాలు పెట్టుకుని చేసిన కింగ్‌డమ్ సినిమా కూడా అతనికి తీవ్ర నిరాశనే మిగిల్చింది. కింగ్‌డమ్ మూవీతో విజయ్ సాలిడ్ హిట్ అందుకుని కంబ్యాక్ ఇస్తాడని అంతా అనుకున్నారు.కానీ కింగ్‌డమ్ సినిమా కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో విజయ్ ఆశలన్నింటినీ తన తర్వాతి సినిమాపైనే పెట్టుకున్నారు. కింగ్‌డమ్ తర్వాత విజయ్, రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. విజయ్ హీరోగా నటించిన ట్యాక్సీవాలా మూవీతో డైరెక్టర్ గా పరిచయమైన రాహుల్, ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ తో మరో హిట్ ను అందుకున్నారు.ఇప్పుడు రాహుల్ మూడో సినిమాను విజయ్ దేవరకండ హీరోగానే చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లి ఓ షెడ్యూల్ ను పూర్తి చేసుకోగా, ఇప్పుడు ఈ మూవీ రెండో షెడ్యూల్ కు రెడీ అవుతుంది. విజయ్ కెరీర్లో 14వ సినిమాగా తెరకెక్కనున్న ఈ మూవీ సెకండ్ షెడ్యూల్ ఈ నెలాఖరు నుంచి లేదా అక్టోబర్ మొదటి వారం నుంచి హైదరాబాద్ లో వేసిన స్పెషల్ సెట్ లో మొదలవనున్నట్టు సమాచారం.వీడీ14లో రష్మిక మందన్నా హీరోయిన్ గా నటిస్తుండగా, ఈ మూవీ 1854-78 మధ్య కాలంలో జరిగే కథగా తెలుస్తోంది. వీడీ14 తో పాటూ విజయ్ మరో సినిమాను కూడా లైన్ లో పెట్టిన సంగతి తెలిసిందే. రాజా వారు రాణి గారు, అశోక వనంలో అర్జున కళ్యాణం ఫేమ్ రవి కిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ ఓ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా ఆ సినిమా అక్టోబర్ 2న లాంచ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. అక్టోబర్ లేదా నవంబర్ నుంచి ఆ సినిమా షూటింగ్ కూడా మొదలవనుందట. అంటే విజయ్ ఈ రెండు సినిమాలనీ సమాంతరంగా పూర్తి చేయాలని ప్లాన్ చేసినట్టున్నారు. మరి ఈ రెండు సినిమాలైనా విజయ్ కు మంచి సక్సెస్ ను అందించి, అతని కెరీర్ ను మలుపు తిప్పుతాయేమో చూడాలి.





## సినీ దర్శకుడు వైవీఎస్ చౌదరికి మాతృవియోగం

ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు వైవీఎస్ చౌదరి కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తల్లి యలమంచిలి రత్నకుమారి (88) తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, చికిత్స పొందుతూ కన్నుమూశారు. తల్లి మరణంతో వైవీఎస్ చౌదరి తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.

ఈ సందర్భంగా తన తల్లితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ వైవీఎస్ చౌదరి సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్ చేశారు. "పొట్ట కోస్తే అక్షరం ముక్క రాదు అనే సామెతకు మా అమ్మ నిలువెత్తు నిదర్శనం. కానీ, లారీ డ్రైవర్ అయిన మా నాన్నగారి నెల జీతంతోనే తన ముగ్గురు పిల్లలకు పౌష్టికాహారం, చదువులు, వైద్యం, పండుగలు, వేడుకలు వంటి అన్ని అవసరాలను తీర్చిన గొప్ప ఆర్థిక నిపుణురాలు మా అమ్మ" అని ఆయన పేర్కొన్నారు.

"తెల్లవారుజామునే లేచి, పనిమనిషి సహాయం లేకుండా అన్నీ తానై మమ్మల్ని పెంచడానికి తన జీవితాన్నే అంకితం చేసిన ఆదర్శమూర్తి ఆమె. మా అమ్మకు తెలిసిన లెక్కలు, మమ్మల్ని పెంచిన విధానం ఏ చదువూ నేర్పించలేనిది. అలాంటి గొప్ప వ్యక్తి, ఈ భువి నుంచి సెలవు తీసుకుని స్వర్గంలో ఉన్న మా నాన్నగారిని, అన్నగారిని కలుసుకోవడానికి వెళ్లిపోయారు" అంటూ వైవీఎస్ చౌదరి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆయన పోస్ట్ చూసిన అభిమానులు, శ్రేయోభిలాషులు రత్నకుమారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కామెంట్లు చేస్తున్నారు.

## సంచలన ఫ్రాంచైజీలో నేషనల్ క్రష్!



నేషనల్ క్రష్ రష్మికా మందన్నా బాలీవుడ్ లో ఎంత బిజీగా ఉందో చెప్పాల్సిన పనిలేదు. స్టార్ హీరోలే అమ్మడి కోసం వెయిట్ చేస్తున్నారాంటే? నార్త్ లో అమ్మడి డిమాండ్ ఎలా ఉందో అద్దం పడుతుంది. రష్మిక కూడా ఎక్కడా కంగారు పడకుండా ఆచితూచి వ్యవహరిస్తుంది. ఇవాళ్లి నిర్ణయాలే రేపటి భవిష్యత్ గా భావించి సరైన కథలు అయితేనే కమిట్ అవుతుంది. లేదంటే నిర్మొహమాటంగా నో చెబుతుంది. తాను పారితోషికం కోసం పనిచేసే నటిని కాదని నిర్మాతలకు తెలివిగా సంకేతాలు పంపిస్తుంది. తాను ఏ సినిమా కమిట్ అయినా అందులో తప్పని సరిగా స్టార్లు కూడా యాడ్ అయ్యేలా చూసుకుంటుంది. బాలీవుడ్ స్పెషల్ మూవీ: ప్రస్తుతం %-%తామ్మా%-, -%కాక్ టెయిల్ 2 షూటింగ్ లతో బిజీగా ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా సంచలన ఫ్రాంచైజీ %-%దోస్తానా %-% లో హీరోయిన్ గా అమ్మడికి అవకాశం వచ్చినట్లు తెలుస్తోంది. విక్రాంత్ మాస్సే కథానాయకుడిగా కరణ్ జోహార్ ప్రతిష్టాత్మకంగా దోస్తానా 2 ని తెరకెక్కిస్తున్నారు. బాలీవుడ్ లో ఇది ఎంతో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ గా హైలైట్ అవుతుంది. తొలుత ఈ సినిమాలో కార్తీక్ ఆర్యన్ ని హీరోగా తీసుకుని అటుపై అతడిని తప్పించి విక్రాంత్ కు అవకాశం ఇచ్చారు. కార్తీక్ ని అనూహ్యంగా కరణ్ తప్పించడం అప్పట్లో పెద్ద సంచలనంగానే మారింది. నిర్మాతను గడువు కోరిన నటి: దీంతో మరోసారి నెపోటిజం అంశం చర్చకొచ్చింది. అలాంటి పరిస్థితుల్లో విక్రాంత్ ఈ ప్రాజెక్ట్ కు హీరోగా ఎంపికయ్యాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందులో హీరోయిన్ కోసం రకరకాల పేర్లు పరిశీలించారు కరణ్ అండ్ కో. కానీ ఎవ్వర్నీ ఇంత వరకూ ఫైనల్ చేయలేదు. తాజాగా రష్మిక మందన్నానను కరణ్ అప్రోచ్ అయి విషయం చెప్పినట్లు..అందుకు రష్మిక కూడా సానుకూలంగా స్పందించినట్లు ఆమె సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. తుది నిర్ణయం చెప్పడానికి మాత్రం కొంత గడువు కావాలని కోరిందిట.

## బాక్సాఫీస్‌కు పూనకాలు : 'ఓజీ'తో పవన్ ఆల్ టైమ్ రికార్డ్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా చిత్రం 'ఓజీ' బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టిస్తోంది. భారీ అంచనాల మధ్య నిన్న విడుదలైన ఈ సినిమా, తొలిరోజే రికార్డు స్థాయి కలెక్షన్లతో సంచలనం రేపింది. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు విడుదలైన చిత్రాల్లో ఇదే అతిపెద్ద ఓపెనర్‌గా నిలిచి, పవన్ స్టార్‌డమ్‌ను మరోసారి రుజువు చేసింది.ట్రేడ్ ట్రాకర్ సాక్నిల్క్ సమాచారం ప్రకారం, 'ఓజీ' చిత్రం విడుదలైన మొదటి రోజే దేశీయంగా రూ. 70 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. అంతకుముందు రోజు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన పెయిడ్ ప్రివ్యూల ద్వారా మరో రూ. 20.25 కోట్లు వచ్చాయి. దీంతో ఈ సినిమా మొత్తం వసూళ్లు ఇప్పటికే రూ. 90.25 కోట్లకు చేరాయి. ప్రపంచవ్యాప్తంగా తొలిరోజు కలెక్షన్లు రూ. 150 కోట్ల మార్కును దాటవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రభంజనంతో పవన్ కల్యాణ్ తన గత చిత్రం 'హరి హర వీరమల్లు' (తొలిరోజు రూ. 34 కోట్లు) రికార్డును సునాయాసంగా అధిగమించారు.ఈ ఏడాది విడుదలైన ఇతర పెద్ద చిత్రాల రికార్డులను కూడా 'ఓజీ' బద్దలు కొట్టింది.


## 'ది రాజా సాబ్' ట్రైలర్ డేట్ వచ్చేసింది!



రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' చిత్రం నుంచి ఓ కీలకమైన అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ట్రైలర్‌ను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సిద్ధమయ్యారు. అక్టోబర్ 2న రాబోతున్న ఈ ట్రైలర్‌ను, అదే రోజు విడుదలవుతున్న 'కాంతారా చాప్టర్ 1' సినిమాతో పాటు థియేటర్లలో ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇప్పటికే ఈ ట్రైలర్ సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తయినట్లు సమాచారం. టీజర్‌లో రొమాంటిక్, కామెడీ అంశాలను చూపించిన దర్శకుడు మారుతి, ఈసారి అందుకు భిన్నంగా హారర్, యాక్షన్ సన్నివేశాలతో ట్రైలర్‌ను కట్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి.ఈ సినిమా విడుదల తేదీపై కొంతకాలంగా ఉన్న సందిగ్ధతకు ట్రైలర్‌తో తెరపడే అవకాశం కనిపిస్తోంది. మొదట డిసెంబర్ 5న విడుదల చేయాలని భావించినా, తాజా సమాచారం ప్రకారం సినిమాను 2025 జనవరి 9కి వాయిదా వేసినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటనను ట్రైలర్‌లోనే చిత్రబృందం వెల్లడించవచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి.మారుతి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

## సోల్ ఆఫ్ జటాధర



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న సూపర్ నేచరల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించే ఈ పాన్ -ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. అద్భుతమైన విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో తెరకెక్కుతున్న జటాధర నవంబర్ 7న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. మేకర్స్ తాజాగా ఫస్ట్ ట్రాక్ 'సోల్ ఆఫ్ జటాధార'ను విడుదల చేశారు. సాంప్రదాయ సంగీతం, ఆధ్యాత్మిక టచ్
నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న సూపర్ నేచరల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించే ఈ పాన్ -ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. అద్భుతమైన విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో తెరకెక్కుతున్న జటాధర నవంబర్ 7న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. మేకర్స్ తాజాగా ఫస్ట్ ట్రాక్ 'సోల్ ఆఫ్ జటాధార'ను విడుదల చేశారు